AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

aakshithanews | akshithatelugudaily

సోమవారం, సెప్టెంబర్ 15, 2025 | సంపుటి : 15 సంచిక : 308 | పేజీలు : 12, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure



స్వరాజ్, స్వధర్మం, స్వభాషలతోనే

# ఆత్మ గౌరవం

హిందీని ఆ ఒక్క రంగానికే పరిమితం చేయొద్దు

సైన్స్, టెక్నాలజీ, న్యాయ రంగాల్లోనూ హిందీ వాడాలి

ప్రాంతీయ భాషలకు హిందీ పోటీ కాదు, స్నేహితురాలు మాత్రమే

తమ మాతృభాషలోనే లేఖలు రాయాలంటూ

సీఎంలకు కేంద్ర హోంమంత్రి పిలుపు





**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** హిందీని కేవలం సంభాషణలకు, అధికారిక కార్యకలాపాలకు మాత్రమే పరిమితం చేయకూడదని, సైన్స్, టెక్నాలజీ, న్యాయం, పోలీసు యంత్రాంగం వంటి కీలక రంగాలకు కూడా దానిని మూలస్తంభంగా మార్చాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. హిందీ ఇతర భారతీయ భాషలకు పోటీ కాదని, వాటన్నిటికీ ఒక నేస్తం మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. హిందీ దివస్ సందర్భంగా ఆదివారం జరిగిన ఐదవ అఖిల భారత అధికార భాషా మిగతా 2లో..

## సమన్వయంతో పనిచేసి జూబ్లీహిల్స్ సక్సెస్ చేయాలి

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : సమన్వయంతో పనిచేసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో పార్టీ ఇంచార్జ్ మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంపై చర్చించారు.
ఈ సమావేశంలో ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్, పీసీసీ అధ్యక్షులు, ఎంఎల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , పొన్నం ప్రభాకర్ , వివేక్ వెంకటస్వామి , గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఇతర కార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించేందుకు అవసరమైన కార్యాచరణపై తమ అభిప్రాయాలను మిగతా 2లో..

## నన్ను తిట్టినా భరిస్తాను... కానీ...!

ప్రధాని మోదీ

అసోం పర్యటనలో కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహం




నుమాలిగఢ్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రముఖ గాయకుడు, భారతరత్న భూపేన్ హజారికాను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా అవమానించిందని, ఈశాన్య రాష్ట్రాల ప్రజల మనోభావాలను దెబ్బతీయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భూపేన్ హజారికాకు భారతరత్న ప్రకటించిన రోజు మిగతా 2లో..

## టీ నుంచి డిన్నర్ వరకు... జీఎస్టీ మేలు

నిర్మలా సీతారామన్



చెన్నై, అక్షిత ప్రతినిధి : ప్రజల దైనందిన జీవితంలోని ప్రతి అంశంలోనూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఉదయం తాగే టీ నుంచి రాత్రి తినే భోజనం వరకు ప్రతి వస్తువుపై జీఎస్టీ సంస్కరణల సానుకూల ఫలితాలు ప్రజలకు అందుతున్నాయని వివరించారు. ఈ సంస్కరణల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతోందని ఆమె స్పష్టం చేశారు. గతంలో 12 శాతం పన్ను శ్లాబులో ఉన్న 99 శాతం వస్తువులను ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల అనేక నిత్యావసర వస్తువులు మరింత చౌకగా లభిస్తున్నాయని, తద్వారా సామాన్య ప్రజలకు ప్రత్యక్షంగా ఉపశమనం కలుగుతోందని అన్నారు. ఇన్ పుట్ ఖర్చులు తగ్గడంతో ఉత్పత్తి వ్యయం మిగతా 2లో..

## 3న అలయ్ బలయ్

సంస్కృతికి ప్రతీక అలయ్ బలయ్

సీఎం రేవంత్‌ను కలిసిన దత్తాత్రేయ

సీఎంకు ఆహ్వాన పత్రిక అందజేత



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని ఆదివారం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాద పూర్వకంగా కలిశారు. అక్టోబర్ 3న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే అలయ్ బలయ్ కార్యక్రమానికి రేవంత్ రెడ్డిని దత్తాత్రేయ మిగతా 2లో..

## పనిలో ఐక్యత, స్వేచ్ఛలో గౌరవం సర్దార్ పటేల్

సీబీసీ ఏర్పాటు చేసిన 'ఫోటో ఎగ్జిబిషన్'ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ






హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పనిలో ఐక్యత, స్వేచ్ఛలో గౌరవం సర్దార్ పటేల్ దేశానికి ఇచ్చిన కానుక" అని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17వ తేదీకి గల మిగతా 2లో..

## భారత ప్రగతికి బలమైన పునాది

దేశ భవితకు ఇంజనీర్ల పాత్ర కీలకం

ఇంజనీర్స్ డే గ్రీటింగ్స్: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తమ మేధో శక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజినీర్లదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజనీర్లందరికీ ముఖ్యమంత్రి ఇంజనీర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ఆర్థికాభివృద్ధికి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు మిగతా 2లో..

## ట్రాఫిక్ అడ్డంకులు ఉండొద్దు

జాతరపై రాజకీయాలొద్దు

బైక్ పై ముందు ములుగు

ఎస్పీ శబరిష్.. వెనుక మంత్రి సీతక్క

హోదాను పక్కనపెట్టి బైక్‌పై కలియ తిరిగిన సీతక్క

మేడారం జాతర రహదారులను పరిశీలించి పలు సూచనలు చేసిన మంత్రి సీతక్క



**ములుగు, అక్షిత ప్రతినిధి :** ములుగు జిల్లా మేడారం మహా జాతర ఏర్పాట్లను పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క మిగతా 2లో..

200 రోజులు గడిచినా మృతదేహాలు

## వెలికితీయరా?

రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 200 రోజులు పూర్తి

ఆరుగురు కార్మికుల మృతదేహాలు ఇంకా వెలికితీయని ప్రభుత్వం





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ ) సొరంగం కూలిన ఘటన జరిగి 200 రోజులు దాటినా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ. రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ సర్కారు నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని మిగతా 2లో..



## వైసీపీ అవినీతికి మోదీ చంద్రబాబు అడ్డుకట్ట

విశాఖలో బీజేపీ 'సారథ్యం' యాత్ర ముగింపు సభకు హాజరైన జేపీ నడ్డా

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం పటిష్టం

విశాఖపట్నం, అక్షిత ప్రతినిధి :ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అవినీతి, అప్రజాస్వామిక విధానాలతో అంధకారంలోకి వెళ్లిపోయిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ చీకటి రోజులకు చరమగీతం పాడారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. మోదీ, చంద్రబాబుల సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని అన్నారు. విశాఖపట్నంలో ఆదివారం మిగతా 2లో..

బంద్‌కు పిలుపునిచ్చినా

## చలించని సర్కార్

టెండర్లపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల చదువుపై ఎందుకు లేదు ?

రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయలేదు

విద్యాసంస్థలు మూతపడే ప్రమాదం

తన్నీరు హరీష్ రావు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, వేలాది విద్యాసంస్థల మనుగడ ప్రమాదంలో పడిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బకాయిలు పేరుకుపోయినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని, ఇది సిగ్గుచేటని ఆయన విమర్శించారు. హరీశ్ రావు స్పందిస్తూ... "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


## 200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా?




(మొదటిపేజీ తరువాయి)
ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. "అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం 200 రోజులు గడిచినా ఆరుగురు బాధితుల మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది. వారి కుటుంబాలకు ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం అందించలేదు" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న సమస్యలకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపి హడావుడి చేసిన బీజేపీ.. ఎస్ఎల్బీసీ ఘటనపై ఎందుకు స్పందించడం లేదు? ఎందుకు ఎలాంటి దర్యాప్తు బృందాన్ని పంపలేదు? తెలంగాణలో కాంగ్రెస్ (ఛోటే భాయ్)ను బీజేపీ (బడే భాయ్) ఎందుకు కాపాడుతోంది? వీరి మధ్య ఉన్న ఈ అపవిత్ర బంధం ఏమిటి?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. "మేం అధికారంలోకి వచ్చిన రోజున ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తాం. ఆరుగురు కార్మికులను సజీవ సమాధి చేసిన వారు తగిన మూల్యం చెల్లించుకునేలా చేస్తాం. కాంగ్రెస్ నాశనం చేసిన ప్రతిదానికీ సమాధానాలు రాబడతాం" అని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ సొరంగం పైకప్పులోని కొంత భాగం కూలిపోవడంతో 8 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగినప్పుడు టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) సహాయంతో దాదాపు 50 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రమాదం జరిగిన 14 కిలోమీటర్ల లోపల ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గాలింపు చర్యల అనంతరం పంజాబ్‌కు చెందిన టీబీఎం ఆపరేటర్ గుర్ ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మార్చి 9న, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్ట్ మేనేజర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని మార్చి 25న వెలికితీశారు. కాగా, శ్రీనివాస్ (ఉత్తర ప్రదేశ్), సన్నీ సింగ్ (జమ్మూ కాశ్మీర్) సహా జార్ఖండ్‌కు చెందిన సందీప్ సాహు, జెగ్తా జెస్, సంతోష్ సాహు, అనూజ్ సాహు మృతదేహాలు ఇంకా లభ్యం కాలేదు.

## వైసీపీ అవినీతికి మోదీ చంద్రబాబు అడ్డుకట్ట




(మొదటిపేజీ తరువాయి)
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేపట్టిన 'సారథ్యం' యాత్ర ముగింపు సభకు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "2014కు ముందు దేశంలో వారసత్వ, అవినీతి రాజకీయాలు రాజ్యమేలాయి. అదే తరహాలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ సర్వనాశనమైంది. రాష్ట్ర ప్రజలను గత పాలకులు దారుణంగా మోసం చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు" అని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో ఏపీ మళ్లీ పునరుజ్జీవనం పొందుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' అనే నినాదంతో దేశం ముందుకు సాగుతోందని నడ్డా గుర్తుచేశారు. దశాబ్దాల నాటి అయోధ్య రామమందిర కలను సాకారం చేయడం, ట్రిపుల్ తలాక్ రద్దు, జీఎస్టీ వంటి చారిత్రక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదేనని ఆయన కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన నడ్డా, రాష్ట్రానికి కేటాయించిన పలు కీలక ప్రాజెక్టులను ప్రస్తావించారు. సాగర్ మాల పథకం కింద 14 పోర్టుల నిర్మాణం, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతిలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేయడం, జాతీయ రహదారుల విస్తరణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం పెద్దపీట వేస్తోందన్నారు. విద్య, ఆరోగ్య రంగాల్లో పది కేంద్ర విద్యాసంస్థలు, ఆరు కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భోగాపురం విమానాశ్రయానికి రూ.625 కోట్ల నిధులు విడుదల చేశామని, దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు, అమృత్ భారత్, వందే భారత్ వంటి ఆధునిక రైల్వే సేవలతో రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీని బలోపేతం చేయడంతో పాటు, మిత్రపక్షాలైన టీడీపీ, జనసేనలతో కలిసికట్టుగా పనిచేస్తామనే స్పష్టమైన సందేశాన్ని ఈ సభ ద్వారా నడ్డా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం స్థిరంగా ఉందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బంద్‌కు పిలుపునిచ్చినా చలించని సర్కార్

(మొదటిపేజీ తరువాయి)
చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఇంజినీరింగ్‌తో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు మూతపడే దుస్థితి నెలకొంది. సుమారు 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. సెమిస్టర్ పరీక్షలు సైతం వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఫీజు బకాయిల కోసం సోమవారం నుంచి విద్యాసంస్థల యాజమాన్యాలు నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. "ఉద్యోగులకు జీతాలు, విద్యార్థులకు ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవని చెబుతున్న ముఖ్యమంత్రి, కమిషన్లు వచ్చే ప్రాజెక్టులకు మాత్రం లక్షల కోట్ల టెండర్లు ఎలా పిలుస్తున్నారు? మూసీ సుందరీకరణకు రూ. 1.50 లక్షల కోట్లు, ఫ్యూచర్ సిటీకి రూ. 20 వేల కోట్లు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు రూ. 25 వేల కోట్ల టెండర్లు పిలిచేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయల టెండర్లపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల చదువుపై ఎందుకు లేదు?" అని హరీశ్ రావు నిలదీశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, తమ హయాంలో పెద్ద నోట్ల రద్దు, కరోనా వంటి తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయాల్లోనూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపలేదని గుర్తుచేశారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రూ. 20 వేల కోట్లకు పైగా బకాయిలు చెల్లించామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో హామీ ఇచ్చి కూడా ప్రభుత్వం మాట తప్పిందన్నారు.

ఫీజులు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని హరీశ్ రావు అన్నారు. "అద్దెలు, కరెంట్ బిల్లులు కట్టలేక, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు సతమతమవుతున్నాయి. మరోవైపు, ఫీజులు చెల్లించలేదని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా యాజమాన్యాలు నిలిపివేస్తుండటంతో వారు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది" అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ముఖ్యమంత్రి అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారని, యూడైస్ రిపోర్టు ప్రకారం ఈ ఏడాది 47 వేల మంది విద్యార్థులు తగ్గారని ఆయన ఆరోపించారు.

ఎన్నికల మేనిఫెస్టోలో గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మరో పెద్ద పోరాటానికి సిద్ధమవుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పనిలో ఐక్యత, స్వేచ్ఛలో గౌరవం సర్దార్ పటేల్

(మొదటిపేజీ తరువాయి)
చారిత్రక ప్రాముఖ్యతను వివరిస్తూ... హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాలని గవర్నర్ విజ్ఞప్తి చేశారు. "హైదరాబాద్ రాష్ట్రం భారతదేశ ఆత్మలో విలీనమైన రోజు అది. రజాకార్ల నిరంకుశత్వాన్ని ఎదిరిస్తూ హైదరాబాద్ ప్రజలు దృఢంగా నిలిచారు. వారు పోరాటం చేశారు.. బాధలుపడ్డారు... చివరికి విజయం సాధించారు. వారి జ్ఞాపకాలను గౌరవించడం.. వారి కథను భవిష్యత్ తరాలకు అందించడం మన పవిత్ర కర్తవ్యం" అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ విముక్తి ఉద్యమంలో భాగమైన చారిత్రక సంఘటనలు, పోరాట యోధుల వ్యక్తిత్వాలను వర్ణిస్తూ సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన రాష్ట్రంలోని పౌరులందరికీ చేరాలని జిష్ణు దేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ రూపొందించిన "లిబరేషన్ ఆఫ్ హైదరాబాద్ సంస్థాన్" వర్చువల్ ఎగ్జిబిషన్‌నూ గవర్నర్ ప్రారంభించారు. సాలార్ జంగ్ మ్యూజియం సహకారంతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం (ఎన్‌సీఎస్ఎమ్) అభివృద్ధి చేసిన ఈ గ్యాలరీ నిజాం పాలనను, నాటి సామాజిక-ఆర్థిక పరిస్థితులు, ఉప్పొంగిన జాతీయవాదం, హైదరాబాద్ సంక్షోభం, ఆపరేషన్ పోలో, ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ విలీనమైన చరిత్రనంతా వివరంగా ప్రదర్శించింది.




ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ.. హైదరాబాద్ ఏకీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన నిర్ణయాత్మక పాత్రను గుర్తు చేసుకున్నారు. "హైదరాబాద్‌ను పాకిస్తాన్‌లో విలీనం చేయడానికి ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ పటేల్ భారత్‌లో విలీనం అయ్యేలా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడానికి, ప్రతియేటా విమోచన దినోత్సవాన్ని నిర్వహించడానికి కట్టుబడి ఉంది" అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రన్ రావు, పీఐబీ-సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సమర్ నందా, ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన దాదాపు 50 ప్యానెళ్లతో కూడిన నాలుగు రోజుల ప్రదర్శన ఈ నెల 14 నుంచి 17 వరకు నగరంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రజల సందర్శన కోసం తెరిచి ఉంటుంది.

## నన్ను తిట్టినా భరిస్తాను... కానీ...!

(మొదటిపేజీ తరువాయి)
'పాటలు పాడేవారికి, డ్యాన్సులు చేసేవారికా మోదీ భారతరత్న ఇచ్చేది?' అని నాటి కాంగ్రెస్ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా బాధించాయి" అని తెలిపారు. తనను ఎవరైనా దూషించినా తాను శివుడిలా విషాన్ని దిగమింగుతానని, కానీ ఈశాన్య ప్రజలు ఆరాధించే వ్యక్తిని అవమానిస్తే మాత్రం సహించలేనని ఆయన భావోద్వేగంగా అన్నారు.




అంతకుముందు, మంగళ్‌దోయ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కొత్త మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, జీఎన్ఎం స్కూల్, బీఎస్సీ నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు గువాహటిలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ఉద్దేశించిన రింగ్ రోడ్డు ప్రాజెక్టు, బ్రహ్మపుత్ర నదిపై నిర్మించనున్న కురువ-నారెంగి వంతెన పనులను కూడా ప్రారంభించారు. భూపేన్ హజారికా శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు శనివారమే అసోంకు వచ్చినట్లు ప్రధాని గుర్తుచేశారు. ఈ పర్యటనలో భాగంగా, గోలాఘాట్ జిల్లాలోని నుమాలిగఢ్‌లో ఏర్పాటు చేసిన బయో-ఇథనాల్ ప్లాంట్‌ను కూడా ఆయన ప్రారంభించనున్నారు. అలాగే, నుమాలిగఢ్ రిఫైనరీ లిమిటెడ్‌లో పాలీప్రొఫైలిన్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

## ట్రాఫిక్ అడ్డంకులు ఉండొద్దు

(మొదటిపేజీ తరువాయి)
ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క మేడారం పరిసర ప్రాంతాల్లో బైక్ పై పర్యటించి రహదారుల పరిస్థితిని పరిశీలించారు. జాతర సమయంలో లక్షలాది మంది





భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించేందుకు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన ప్రత్యేక మార్గాలపై పోలీసు అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రముఖుల రాకపోకల వల్ల భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. జాతర ప్రాంతంలో వాహనాల కదలిక, పార్కింగ్ సదుపాయాలు, అత్యవసర వాహనాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా సమగ్ర ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అయితే హోదాను పక్కనపెట్టి మంత్రి సీతక్క ఎస్పీ బైక్ ప్రయాణించి మహా జాతర ఏర్పాట్లను పరిశీలించడంతో స్థానికులు జై సీతక్క అంటూ నినాదాలు చేశారు.

## స్వరాజ్, స్వధర్మం, స్వభాషలతోనే ఆత్మగౌరవం

(మొదటిపేజీ తరువాయి)
సమ్మేళనంలో అమిత్ షా ప్రసంగించారు. "అన్ని పనులు భారతీయ భాషల్లో జరిగినప్పుడు, ప్రజలతో మన బంధం దానంతట అదే బలపడుతుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక ప్రత్యేక పిలుపునిచ్చారు. తమ మాతృభాషలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని, ఆ లేఖలకు తాను కూడా వారి భాషలోనే సమాధానం ఇస్తానని హామీ ఇచ్చారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో భారతీయ భాషలకు, సంస్కృతికి పునరుజ్జీవనం లభించిందని షా ప్రశంసించారు. ఐక్యరాజ్యసమితి, జీ-



20 వంటి అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోదీ హిందీలో మాట్లాడి భారతీయ భాషల గౌరవాన్ని ఇనుమడింపజేశారని గుర్తుచేశారు. బానిసత్వపు చిహ్నాల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ప్రధాని మోదీ తీసుకున్న 'పంచ ప్రాణ్' (ఐదు ప్రతిజ్ఞలు)లో భాషలకు కూడా కీలక పాత్ర ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చెప్పిన మాటలను ఆయన ఉటంకించారు. 'స్వరాజ్, స్వధర్మం, స్వభాష' అనే మూడు అంశాలు దేశ ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్నాయని అన్నారు. పిల్లలకు వారి మాతృభాషలోనే విజ్ఞానాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. వేరే భాషలో నేర్చుకోవడం వల్ల పిల్లల అభ్యాస సామర్థ్యం 30 శాతం వరకు తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు. 'భారతీయ భాషా అనుభాగ్' ఏర్పాటుతో అధికార భాషా విభాగం ఇప్పుడు పూర్తిస్థాయి శాఖగా మారిందని ఆయన తెలిపారు.

## సమన్వయంతో పనిచేసి జూబ్లీహిల్స్ సక్సెస్ చేయాలి



(మొదటిపేజీ తరువాయి)
వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకులకు దిశానిర్దేశం చేసి, సమన్వయంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలని నాయకులను ఆదేశించారు.

## భారత ప్రగతికి బలమైన పునాది

(మొదటిపేజీ తరువాయి)
నిర్మించిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జన్మదినమైన సెప్టెంబర్ 15ను పురస్కరించుకొని, ఆయన జ్ఞాపకార్థం ఇంజనీర్స్ డే గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీరుగా, దార్శనికుడిగా, విద్యాప్రదాతగా, నిపుణుడిగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా ప్రత్యేకతను చాటారన్నారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ సాంకేతికతతో వివిధ రంగాలలో ఆయన చేసిన కృషి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి ఆదర్శంగా నిలిచాయని సిఎం చెప్పారు. మూసీ వరదల నుంచి హైదరాబాదు నగరాన్ని రక్షించేందుకు జల నియంత్రణ ప్రణాళికలు, ఎన్నో గొప్ప నిర్మాణాలు చేపట్టటంలో ప్రత్యేక చొరవ చూపించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర,ఇంజనీరింగ్ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు అందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్యని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర అభివృద్ధిలో ఇంజనీర్స్ తమ వంతు పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## టీ నుంచి డిన్నర్ వరకు...జీఎస్టీ మేలు

(మొదటిపేజీ తరువాయి)
కూడా తగ్గి, అంతిమంగా వినియోగదారులకు ధరల భారం తగ్గుతుందని ఆమె విశ్లేషించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన పారదర్శక, సులభతరమైన పన్నుల విధానాల వల్లే గత ఎనిమిదేళ్లలో పన్ను పరిధిలోకి వచ్చే వ్యాపారాల సంఖ్య 66 లక్షల నుంచి 1.5 కోట్లకు పెరిగిందని ఆమె గణాంకాలతో సహా వివరించారు. పన్ను వర్గీకరణలను మరింత స్పష్టంగా, సులభంగా మార్చడం వల్ల వ్యాపారులకు ఎలాంటి గందరగోళం లేకుండా పోయిందని, ఈ సౌలభ్యం తయారీదారులు, పంపిణీదారులు సైతం పన్ను వ్యవస్థలో చేరేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. 2018లో రూ. 7.18 లక్షల కోట్లుగా ఉన్న స్థూల జీఎస్టీ వసూళ్లు, ఇప్పుడు రూ. 22.08 లక్షల కోట్లకు పెరిగాయని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ పెరుగుదల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తోందన్నారు. తనపై కొందరు విమర్శలు చేస్తూ, ప్రజలను ఇబ్బంది పెట్టడమే తన పని అని అంటున్నారని, కానీ తాము దేశం కోసం పనిచేస్తున్నామని ఆమె అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ ప్రారంభం నుంచి రాష్ట్రాల ఆర్థిక మంత్రులు భాగస్వాములుగా ఉన్నారని, అన్ని నిర్ణయాలు సమష్టిగానే తీసుకున్నామని ఆమె స్పష్టం చేశారు.

## 3న అలయ్ బలయ్

(మొదటిపేజీ తరువాయి)
ఆహ్వానించారు. ఈ మేరకు సీఎంకు ఆహ్వాన పత్రికను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయను సీఎం రేవంత్ శాలువా కప్పి సత్కరించారు. కాగా, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతిఏటా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని దత్తాత్రేయ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రాజకీయాలకు అతీతంగా ఈ వేడుకలు ప్రతీ ఏడాది దసరా సమయంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముఖ్య మంత్రులు, అధికారులు, సెలబ్రిటీలు, ప్రముఖులు పాల్గొంటారు.



# శాంతి సోదర భావంతో మెలగాలి

**నల్లగొండలో ఘనంగా మిలాద్ ఉన్ నబి ర్యాలీ**

**ప్రవక్త బోధనలు ప్రపంచ మానవాళికి స్ఫూర్తి**

**నల్గొండ వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :**

ప్రేమ, దయ, ఐక్యత పాఠం గుర్తు చేస్తూ మిలాద్ జులుస్ కమిటీ ఆధ్వర్యంలో విశేషంగా ర్యాలీ ప్రశాంతంగా ముగిసిన ర్యాలీ నల్లగొండ పట్టణ కేంద్రంలో మిలాద్ జులుస్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ పట్టణ వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ ప్రపంచ మానవాళి కి స్ఫూర్తి దాయకం అని యువత వారి మార్గాన నడవాలి అని కులమతాలకు అతీతంగా మిలాద్ జులుస్ నిర్వహించుకోవాలని, ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న మిలాద్ జులూస్ కమిటీ వారికి, మరియు పట్టణ ప్రజలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఐ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మిలాద్ జులుస్ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ. మిలాద్ జులూస్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినం సందర్భంగా వారి ప్రేమలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, నల్లగొండ డిఎస్ పి శివరాం రెడ్డిలు ప్రత్యేకమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ర్యాలీ హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి మెట్ల దగ్గర నుంచి ప్రారంభమై క్లాక్ టవర్ అర్పి రోడ్డు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఓల్డ్ సిటీ చౌరస్తా గంజి ఏరియాల నుంచి తిరిగి దర్గా మెట్ల వద్దకు భారీ ర్యాలీ చేరుకున్నది. అనంతరం కమిటీ సభ్యులు దాదాపు 500 మందికి ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషంట్లకు, నిరుపేదలకు పటేల్ ఫుడ్స్ వారి రాగి బిస్కెట్లు మరియు పండ్లు, పౌష్టిక ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మిలాద్ జులుస్ కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ సల్మాన్ ఖాద్రి, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫాజిల్, జనరల్ సెక్రెటరీ సయ్యద్ ఉబేదుల్లా ఖాద్రి, అడ్వైజర్ ఎండి కలీమ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతియాజ్ హుస్సేన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జమాల్ ఖాద్రి, అడ్వకేట్ మసీయుద్దిన్, మాజీ ఏఐఎంఐఎం జిల్లా నాయకులు అహ్మద్ కలీం, సయ్యద్ లతీఫ్ షావుల్లా ఖాద్రి ముజావర్ సమీ ఖాద్రి, సుఫియా ఖాద్రి, తబ రేస్ ఖాద్రి, అవేస్ ఖాద్రి, నసిర్, ఫిరోజ్, ఉమైర్ మరియు పుర పట్టణ ప్రముఖులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ కబడ్డి పోటీలకు క్రిష్ణవేణి విద్యార్థి మత్యగిరి ఎంపిక.

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థి మెడబోయిన మత్యగిరి అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. మొదట మండల స్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికై, 13న వలిగొండ మండలం పులిగిల్ల లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు మత్యగిరి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ కబడ్డి పోటీలకు ఎంపికైన మత్యగిరిని, పాఠశాల పిఈటీ ప్రవీణ్ కుమార్ ను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి తో పాటు ఉపాధ్యాయులు రషీద్,మురళి, మల్లేష్, శ్రీనివాస్, ఆలీం, పూనం, ఉమారాణీ, లక్ష్మీదేవి, మహాలక్ష్మి, లావణ్య, ఫరియా, వినోద, విజయలక్ష్మి, శ్రావణి, మమత, కరుణ, చైతన్య, మాధవి, శైలజ తదితరులు అభినందించారు.

## రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల్ లింగంపల్లి పరిధిలోని మనోహరాబాద్ లో మాతృదేవోబవ ఏలైట్ ఫార్మ్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి పాల్గొన్న టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి, నవీన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన కొత్త కురుమ మంగమ్మ, శివకుమార్**

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్ల నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు టీపీసీసీ కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ ఆధ్వర్యంలో ఆదివారం రోజు కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ లో అంగరంగ వైభవంగా, ఆనందోత్సవాల నడుమ జరిగాయి . ఈ సందర్భంగా శివకుమార్ దంపతులు చెల్లా నర్సింహారెడ్డిని శాలువా తో సన్మానం, చేసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా కొత్తకోర్మ శివకుమార్ మాట్లాడుతూ జిల్లా రథసారథి చల్ల నరసింహారెడ్డి ఆహర్నిశలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాడని, ఆయనను భగవంతుడు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంచాలని, ఎల్లప్పుడూ ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి అని అన్నారు.

## లింక బాటిల్‌లో ఈగ

**బేకరీని సీజ్ చేయాలని బాధితుల డిమాండ్**

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**






ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని మంగల్ పల్లి చౌరస్తా వద్ద గల బెంగళూరు బేకరీ అండ్ స్వీట్స్ వద్ద ఆదివారం సాయంకాలం కూల్ డ్రింక్స్ తాగుదామని వెళ్లిన వినియోగదారులకి లింకలో ఈగ రావడంతో బేకరీ యజమానిని అడగగా మాకు ఎలాంటి సంబంధం లేదని ఏదైనా ఉంటే డిస్టిబూటర్ తో మాట్లాడుకోండి అని దురుసుగా మాట్లాడడం జరిగింది. డిస్ట్రిబ్యూటర్ కి చేరవాణి ద్వారా సంప్రదించగా మాట్లాడుతుండగానే ఫోన్ కట్ చేసి తిరిగి మళ్లీ కాల్ చేసిన స్పందించకపోవడంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తూ పురుగులు, ఇంకేదైనా వచ్చిన తర్వాత పరిమాణాలు చోటు చేసుకుంటే ఎవరు బాధ్యులని, ఫుడ్ సేఫ్టీ అధికారులు గాని మున్సిపల్ అధికారులు గానీ వెంటనే స్పందించి ఈ బేకరీ ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఇందిరానగర్ కమాన్ నిర్మాణ శంఖు స్థాపన...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఇందిరానగర్ లో నూతనంగా చేపట్టబోయే కమాన్ నిర్మాణపనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .ఈ సందర్భంగా కార్పొరేటర్ ని శాలువాలతో సత్కరించారు.అనంతరం, స్థానిక నాయకులతో కలిసి కాలనీలోని పలు సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ ప్రెసిడెంట్ అఫ్జల్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, మహమ్మద్, సత్తార్, దినేష్, సుధాకర్, ముకేష్, అన్వర్, అబ్రర్, శేఖర్, వెంకటేష్, ముక్సిద్, అహ్మద్, మొసీన్, సయ్యేద్, సతీష్, ఫయుమ్, స్థానికవాసులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా నర్సింహరెడ్డి జన్మదిన వేడుకలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ తో కలిసి , మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు యలమంచి ఉదయ్ కిరణ్, వారి టీం సభ్యులు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నర్సింహరెడ్డి జన్మదిన వేడుకలలో బాగంగా కర్మన్ ఘాట్ లో, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున నిర్వహించిన జన్మ దిన వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంలో యలమంచి ఉదయ్ కిరణ్ జన్మదినశుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు.ఈ వేడుకలో నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు తదితరులు ఘనంగా పాల్గొని వారికి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా టీచర్స్ డే వేడుకలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో టిచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్స్ కరస్పాం డెంట్ దంపతులు త్రిమూర్తులు పొన్నాడ, వాణి పొన్నాడ లను టీచర్లు ఘనంగా సన్మానించారు. సమాజం లో ఉపాధ్యాయ వృత్తి కి విశిష్టమైన స్థానం, గుర్తింపు ఉందని దాన్ని కాపాడుతూ విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందించాలని త్రిమూర్తులు సూచించారు. తల్లిదండ్రులు మన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులను భావి భారత పౌరులు గా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తమ స్కూల్స్ ల్లో పని చేస్తున్న ఉపాధ్యాయురాళ్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ పద్మావతి, సక్కుబాయి, మధుస్మీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే పచ్చదనం

**డ్రిప్ సౌకర్యంతో మొక్కల రక్షణ**

**మస్జీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. హాఫీజుద్దీన్, ఎండి. మహబూబ్ అలీ బాబా**





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామపంచాయతీ శివారులోని మస్జీద్ అరాఫత్ పర్యవేక్షణలో ఉన్న ఈద్ గాహ్ లో రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ముస్లింలు మొక్కలు నాటారు. మస్జీద్ కమిటీ బాధ్యులు సుమారు 250 మొక్కలు కొనుగోలు చేసి నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గతంలో సుమారు 2000 మొక్కలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నాటడం జరిగిందన్నారు. నాటిన మొక్కలు సంరక్షణ బాధ్యత చేపట్టామని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. హాఫీజుద్దీన్, ఎండి. మహబూబ్ అలీ బాబా, ఖుర్బాన్ అలీ, సోని సమద్, ఎండి.మొయినుద్దీన్, జమాత్ పాషా భాయ్, ఖాజా నాజీముద్దీన్, ఎండి. అస్లాం, ఎండి.నాహిద్, ఎండి.ముజీబ్, పర్వేజ్, జహంగీర్ అలీ, ఖాజా హామీదుద్దీన్, లల్లు, వెంకన్న పాల్గొన్నారు.

# 10,321 కేసులు పరిష్కారం

**వరంగల్ పోలీస్ కమిషనర్**

**వరంగల్, అక్షిత బ్యూరో:**




వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 10,321 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 83 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1079, ఈ పెట్టి కేసులు -6012, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు-3003, సైబర్ కేసులు -227 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 83,48,202 రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు.

# గడ్డోరీగట్టు పోడుభూములపై కుట్రలను ఆపాలి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ హెచ్చరిక.**



**దుమ్ముగూడెం/ అక్షిత న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు పంచాయతీ పరిధిలో గడ్డోరీగట్టు గిరిజన ఆదివాసీలు సాగుచేస్తున్న పోడుభూములను అధికారులు అక్రమంగా లాక్కోవాలని చూస్తున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నేతలు ఆరోపించారు. 2009లోనే రెవిన్యూ, ఫారెస్ట్, ఐటీడీఏ అధికారులు సర్వే చేసి భూములకు సరిహద్దులు గుర్తించగా, కొంతమందికి పోడుపట్టాలు జారీ అయ్యాయని, ఇంకా 21 మంది రైతులు పట్టాల కోసం నిరీక్షిస్తున్నారని పార్టీ నాయకులు గుర్తు చేశారు. గత తొమ్మిది నెలలుగా ఐటీడీఏలో అర్జీలు పెట్టుకున్నా పరిష్కారం దొరకలేదని, తప్పుడు సర్వేల పేరుతో రైతుల సాగుభూములను కిలోమీటర్ల దూరంలో చూపిస్తున్నారని మండిపడ్డారు. “ప్రాణాలైనా హార్పిస్తాం కానీ ఒక్క సెంటు భూమి కూడా వదులుకోం” అని న్యూ డెమోక్రసీ నాయకుడు ముసలి సతీష్ స్పష్టంచేశారు. పాత అధికారులే చేసిన సర్వేలు తప్పా? లేకపోతే ఇప్పుడు జరుగుతున్నవి దొంగ సర్వేలేనా? అని ప్రశ్నించారు. ఆదివాసీలు 1995 నుంచే 1/70, పేషా, అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడుభూముల్లో సాగు చేస్తున్నారని, కానీ ఫారెస్ట్ అధికారులు కుట్రపన్ని కేసులు బనాయిస్తూ నిరపరాధుల్ని జైలు బారిన పడేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే కొందరు జైలులో మగ్గుతున్నారని, మిగతావారు కోర్టుల చుట్టూ తిరుగుతూ నష్టపోతున్నారని ఆయన వాపోయారు. తక్షణమే అక్రమ కేసులు ఎత్తివేసి, రికార్డు ప్రకారం ఉన్న 58, 59 సర్వే నంబర్లలోని పోడుభూములను రైతులకు అప్పగించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులు ఇకపై ఆదివాసీల భూములపై జోక్యం చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కూడా కోరారు.

“మా డిమాండ్లు పరిష్కరించకపోతే ప్రజాసంఘాలను, ఆదివాసీ సంఘాలను కలుపుకొని మంత్రుల ఇళ్లను ముట్టడించక తప్పదు” అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నేతలు హెచ్చరించారు.

# చేపలు పడుతూ చెరువులో గల్లంతు

**చెరువులో పడి మత్స్యకారుడు మృతి**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ వై.సైదులు**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :**





చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ మత్స్యకారుడు మృత్యువాతపడ్డాడు. ఈ సంఘటన శనివారం జరగ్గా ఈరోజు ఆదివారం మృతదేహం లభ్యమయింది. వివరాలకు వెళితే మాడుగులపల్లి మండలం, గజలపురం గ్రామానికి చెందిన సింగం యాదగిరి (37) పెద్దదేవులపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యుడిగా ఉన్నాడు. చేపలు పట్టడమే యాదగిరి వృత్తి కావడంతో నల్గొండ జిల్లా కేంద్రంలోని బిటిఎస్ లో నివాసం ఉంటూ పానగల్ చెరువులో చేపలు పట్టుకొని జీవించేవాడు.రోజు మాదిరిగానే శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సింగం యాదగిరి అతని కొడుకు వరుణ్ తేజ్ ఇద్దరు కలిసి పానగల్ ఉదయ సముద్రం కట్ట వద్దకు వెళ్లి, కట్టపై వరుణ్ తేజ్ ను కూర్చోబెట్టి చేపలు పట్టేందుకు యాదగిరి వల తీసుకొని చెరువులోకి తెప్ప పై వెళ్ళాడు. తెప్పపై ఉండి వలలో చేపలు పడుతుండగానే ఒక్కసారిగా వర్షం కురిసింది, బలమైన గాలికి తెప్ప ప్రమాదవశాత్తు తిరగబడి సింగం యాదగిరి చెరువులో మునిగాడు.కట్టపై కూర్చున్న వరుణ్ తేజ చూసి అక్కడున్న వారి సహాయంతో పోలీసులకు సమాచారం అందించి యాదగిరి ఆచూకీ కోసం పొద్దు పోయే వరకు వెతికిన దొరకలేదు. ఆదివారం ఉదయం జాలర్ల సహాయంతో ఉదయ సముద్రంలో గల్లంతైన యాదగిరి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి భార్య సింగం సత్యవతి టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారని ఎస్ ఐ, వై.సైదులు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

*ట్రంప్ సుంకాలు భారత్ కు సంక్లిష్టంగా ఉన్నాయి. ఇరు దేశాల మధ్య బంధం కాసింత దూరం కానుంది. వ్యక్తిగతంగా భారత్ ప్రధాని మోడీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపిస్తున్నప్పటికి తాజాగా చోటు చేసుకున్న పరిణామాలు ఇరు దేశాల మధ్య కాసింత అగాధం పెరిగింది. 'మోదీతో నేను ఎప్పుడూ స్నేహంగానే ఉంటాను. ఆయనో గొప్ప ప్రధాని. అయితే, ప్రస్తుతం ఆయన చేస్తున్న పని నాకు నచ్చలేదు. కానీ, ఇండియా, అమెరికా మధ్య ప్రత్యేక సంబంధం ఉంది. దాని గురించి దిగులు చెందాల్సిన అవసరం లేదు'.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వైట్‌హౌస్ ఓవల్ ఆఫీస్‌లో అన్న మాటలివి. అగ్రరాజ్య అధినేత మాటల్లో ఎన్ని వైరుధ్యాలున్నాయో ఇప్పుడు అమెరికా, భారత్ మధ్య అన్ని సంక్లిష్ట అంశాలున్నాయి.*

# కొరవడిన సఖ్యత !

## భారత్-అమెరికా బంధం?




ట్రంప్ సుంకాలు భారత్ కు సంక్లిష్టంగా ఉన్నాయి. ఇరు దేశాల మధ్య బంధం కాసింత దూరం కానుంది. వ్యక్తిగతంగా భారత్ ప్రధాని మోడీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపిస్తున్నప్పటికి తాజాగా చోటు చేసుకున్న పరిణామాలు ఇరు దేశాల మధ్య కాసింత అగాధం పెరిగింది. 'మోదీతో నేను ఎప్పుడూ స్నేహంగానే ఉంటాను. ఆయనో గొప్ప ప్రధాని. అయితే, ప్రస్తుతం ఆయన చేస్తున్న పని నాకు నచ్చలేదు. కానీ, ఇండియా, అమెరికా మధ్య ప్రత్యేక సంబంధం ఉంది. దాని గురించి దిగులు చెందాల్సిన అవసరం లేదు'.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వైట్‌హౌస్ ఓవల్ ఆఫీస్‌లో అన్న మాటలివి. అగ్రరాజ్య అధినేత మాటల్లో ఎన్ని వైరుధ్యాలున్నాయో ఇప్పుడు అమెరికా, భారత్ మధ్య అన్ని సంక్లిష్ట అంశాలున్నాయి. ఇండియా ఎగుమతి చేసే సరుకులు, సేవలపై పన్నులను మొదట పాతిక శాతం, ఆ తర్వాత 50 శాతానికి ట్రంప్ ఇటీవల పెంచేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా నుంచి పెద్ద మొత్తంలో ముడిచమురు దిగుమతిచేసుకుంటున్నదంటూ భారత్‌పై రికార్డు స్థాయిలో టారిఫ్‌లు విధించడంతో ఏ అమెరికా నాయకుడూ చేయనంత హాని ఇండియాకు జరిగే ప్రమాదం ముంచు కొస్తున్నది. దీనికి ముఖ్యంగా ప్రధాని మోదీ బాధ్యత కూడా లేకపోలేదు. ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్య దేశమైన అమెరికా, అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యమైన భారత్ మధ్య సంబంధాలు గత రెండు దశాబ్దాల్లో ఎప్పుడూ లేనంతగా క్షీణించాయి. ప్రచ్ఛన్న యుద్ధ శకం ముగిశాక 1990ల్లో అమెరికాతో మైత్రిని భారత్ బలోపేతం చేసుకుంది. డెమొక్రాట్లు అధికారంలో ఉన్నా, ఇప్పటిలా రిపబ్లికన్లు రాజ్యమేలినా రెండింటి మధ్య బంధం, ముఖ్యంగా ఆర్థిక, వాణిజ్య సంబంధాలు, ఇంకా చెప్పాలంటే రాజకీయ బంధాలు బలపడుతూనే వచ్చాయి. దీనికి తోడు ఐటీ విప్లవం కారణంగా 21వ శతాబ్దంలో భారత్ నుంచి వలసల్లో అనూహ్య వేగం పుంజుకున్నది. దీంతో అమెరికాలో భారత సంతతి ప్రజల సంఖ్య 40 లక్షలకు చేరుకున్నది. అయితే, 2017లో మొదటిసారి అధ్యక్ష పదవిని ట్రంప్ చేపట్టాక ఇండియాతో, ప్రధాని మోదీతో అమెరికా మైత్రీ బంధం బలోపేతమైనట్టుగానే కనిపించింది. 2025 జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా తన రెండో ఇన్నింగ్స్‌ను ట్రంప్ ఆరంభించారు. వెంటనే ఆసియా వాణిజ్య దిగ్గజం చైనాతో వ్యాపార కీచులాటలకు తెరతీశారు. అంతటితో ఆగకుండా ఉరుము ఉరిమి మంగలం మీద పడ్డట్టు ఇండియాపై విరుచుకుపడ్డారు. గ్లోబల్కైజేషన్ కారణంగా తయారైన వస్తువులు, సరుకులను చైనా నుంచి దిగుమతి చేసుకుంటూ, దేశంలో వస్తుత్పత్తి రంగాన్ని అమెరికా దాదాపు మూసివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వాణిజ్య లోటును సాకుగా చూపించి చైనాను అగ్రరాజ్యం 'శిక్షించబోతున్నదని', ఇక ముందు 'డ్రాగన్' స్థానాన్ని ఇండియా నెమ్మదిగా కైవసం చేసుకుంటుందని అంచనా వేశారు. ఈ జోస్యం నిజం కావడానికి అవకాశాలు తక్కువని అతి త్వరలోనే తేలిపోయింది. చైనాపై కంటే భారత్ మీదే అమెరికా అధ్యక్షుడి ఆగ్రహం రోజూ వారీగా 'వెల్లడవడం' దేశంలో మొదట్లో ఆందోళనకు, తర్వాత అలజడికి కారణమైంది. మోదీ గొప్పవాడని పొగడ్తలతో ముంచెత్తిన ట్రంప్ నిన్నగాక మొన్న ఉక్రెయిన్ పై పోరు 'మోదీ యుద్ధం' అనే వరకూ వెళ్లారంటే, రెండు పెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య సంబంధాలు ఏ దిశగా పయనిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఉక్రెయిన్ ప్రజలను ఊచకోత కోస్తున్న రష్యా నుంచి ముడిచమురు కొనుగోలును భారత్ తక్షణమే ఆపేయాలన్న ట్రంప్ హెచ్చరికను వెంటనే అమలు చేయడం చాలా కష్టం. వాస్తవానికి మన కంటే ఎక్కువ మొత్తంలో రష్యా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటున్న దేశం చైనా. కానీ, ఈ విషయంలో చైనాను ట్రంప్ చూసీ చూడనట్టు వదిలేశారు. అంటే, రష్యా చమురు దిగుమతి అన్నది సాకు మాత్రమేనని స్పష్టమవుతున్నది. ముడి చమురు దిగుమతుల విషయంలో గతంలో పశ్చిమాసియా దేశాలపై ఎక్కువ ఆధారపడిన ఇండియా 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలయ్యాక తన విధానం మార్చుకుంది. ఉక్రెయిన్ పోరు ఆరంభమయ్యే వరకూ రష్యా నుంచి ఇండియా క్రూడాయిల్ దిగుమతులు రెండు శాతం కంటే తక్కువే. ఈ యుద్ధ పర్యవసానాల కారణంగా చవకగా రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు చేసే అవకాశం వచ్చింది. ఇప్పుడు భారత్ చేసుకునే ఆయిల్ దిగుమతుల్లో మూడో వంతు రష్యా నుంచే కావడం గమనార్హం. రష్యా ఆయిల్‌ను ఎవరూ కొనకపోతే అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరుగుతాయని, అది అమెరికా ప్రయోజనాలకు హానికరమని తెలిసే బైడెన్ సర్కారు అప్పట్లో ఆంక్షలు విధించలేదు. ఫలితంగా, అమెరికాకు భారత ఎగుమతులు 8,700 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకోవడంలో ఎలాంటి అవరోధాలు ఎదురుకాలేదు. 2014లో మోదీ గద్దెనెక్కినప్పటి నుంచీ అమెరికాతో వాణిజ్య కార్యకలాపాలు పెంచుకోవడం, అగ్రరాజ్యానికి ఎగుమతులు ప్రోత్సహించడంపై దృష్టి కేంద్రీకరించారు. నిరంతరం మారుతూ ఉండే ట్రంప్ విధానాల వల్ల ఇండియా భారీగా నష్టపోయే పరిస్థితులు దాపురించాయి. మోదీ తన సొంత రాష్ట్ర ప్రయోజనాలకు, అక్కడి మూలాలున్న రిలయన్స్ వంటి బడా కంపెనీలకే ప్రాధాన్యం ఇస్తున్నారనేది జగమెరిగిన సత్యం. దేశంలో అతిపెద్ద చమురుశుద్ధి కర్మాగారం జామ్‌నగర్ రిఫైనరీ ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ వ్యాపారంలో దిగ్గజంగా మారింది. ఫలితంగా ఈ కంపెనీ అధిపతి ముకేష్ అంబానీ ఆసియాలో అతిపెద్ద కుబేరుడయ్యారు. అంతర్జాతీయ పరిణామాలు, గుజరాతీ ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు విధానాలు ముకేష్‌ను ఈ స్థాయికి తీసుకెళ్లాయి. 2021కి ముందు జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ మొత్తం క్రూడాయిల్ దిగుమతుల్లో రష్యన్ ముడి చమురు వాటా 3 శాతమే. 2025లో రష్యా ఆయిల్ దిగుమతులు సగటున 50 శాతానికి ఎగబాకాయి. ఈ వివరాలను ఫిన్లాండ్ కేంద్రంగా పనిచేసే సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఆయిల్ అండ్ క్లీన్ ఎయిర్ (క్రియా) వెల్లడించింది. 2025 మొదటి ఏడు నెలల్లో 1.80 కోట్ల టన్నుల క్రూడాయిల్‌ను రష్యా నుంచి రిలయన్స్ దిగుమతి చేసుకుంది. అంటే మొత్తం మీద రష్యా నుంచి చేసుకునే ఈ దిగుమతులు ఇటీవల 64 శాతం వరకు పెరిగినట్టు లెక్క. రిలయన్స్ చేసుకుంటున్న రష్యా ఆయిల్ దిగుమతులు, దాని ఎగుమతులను (2021 నుంచి 2025 జులై వరకు) 'క్రియా' పరిశీలించగా ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2023 ఫిబ్రవరి నుంచి కిందటి జూలై వరకు ఈ రిఫైనరీ దాదాపు 8600 కోట్ల డాలర్ల విలువైన తన ఉత్పత్తులను ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేసింది. ఆశ్చర్యకరమైన వాస్తవం ఏమంటే రష్యాపై ఆంక్షలు విధించిన దేశాలకు ఈ మొత్తం ఎగుమతుల్లో 43% వెళ్లాయి. మూడో వంతు ఎగుమతులు ఈయూకు, 630 కోట్ల డాలర్ల విలువైన ఎగుమతులు అమెరికాకు చేరుకున్నాయి. 2025 జూలై చివరి వరకు ఈ రిఫైనరీ నుంచి దాని చమురు ఉత్పత్తుల ఎగుమతుల్లో సింహభాగం అమెరికాకు చేరుకోవడం విశేషం. 2025 ఈ రిఫైనరీ ఆయిల్ ఉత్పత్తుల అతిపెద్ద దిగుమతిదారు అమెరికా అయినప్పటికీ ట్రంప్ పోకడలు, దానికి మోదీ స్పందనలో ఎలాంటి మార్పు కనిపించకపోవడం పరిశీలకులకు వింతగా అనిపిస్తున్నది. ట్రంప్ టారిఫ్‌ల హెచ్చింపు వల్ల భారతదేశం యావత్తూ నష్టపోతుంటే రిలయన్స్ మాత్రం భారీగా లబ్ధి పొందుతున్నది. మరో పక్క రష్యా కంపెనీల మెజారిటీ వాటా ఉన్న నయారా ఆయిల్ కంపెనీకి గుజరాత్‌లోని వాదినర్‌లో రిలయన్స్ తర్వాత రెండో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీ ఉంది. ఇది కూడా రష్యా క్రూడాయిల్‌తోనే నడుస్తున్నది. ట్రంప్ సుంకాల పెంపు ఫలితంగా ఇండియాలో కుట్టిన దుస్తులు, వస్త్రాలు, రొయ్యలు వంటి ఆహార ఉత్పత్తుల ఎగుమతులు అమెరికాకు దాదాపు నిలిచిపోయే ప్రమాదం ముంచుకొచ్చింది. ఇండియాలో ఆభరణాలు, టెక్స్‌టైల్స్ సహా అనేక ఉత్పత్తి, తయారీ రంగాల్లో సంక్షోభం ఏర్పడుతుంది. తిరుప్పూర్, బెంగళూరులోని టెక్స్‌టైల్ పరిశ్రమలు భారీగా నష్టపోయే అవకాశాలున్నాయని అంటున్నారు. వ్యాపారాలు మూతపడటమే గాక కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం వచ్చింది. పలు పరిశ్రమలు ఇతర దేశాలకు తెరలేందుకు సిద్ధమవుతున్నాయి.

ఆర్థికపరమైన విషయాల్లో మోదీ ఇకపై దాగుడు మూతలు ఆడలేరు. ట్రంప్ ఆయనను ఇరుకున పెట్టారు. ఇకపై రష్యా ముడిచమురుకు బదులుగా అమెరికా నుంచి కొనుగోలు చేయాలన్నా, లేదా మరేదైనా ఏమీ గోప్యంగా ఉంచలేరు. దేశ ప్రజలు ఇప్పటికే ఆర్థిక నిర్వహణలో వైఫల్యాలకు మూల్యం చెల్లిస్తున్నారు. 50 శాతం సుంకాలతో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది. కొవిడ్ సమయంలో లాక్‌డౌన్ వల్ల నగరాలు, పట్టణాల నుంచి గ్రామాలకు వలసపోయినట్టు పరిశ్రమలు మూతబడి నేడు కూడా చిన్నపాటి వలసలు ఉండొచ్చని పరిశీలకులు అంటున్నారు. ట్రంప్ మొదటి జమానాలో (2017-2021) అమెరికాలోని టెక్సస్ స్టేట్ హ్యూస్టన్‌లో అప్పటికి కొద్ది నెలల క్రితం రెండోసారి ప్రధాని అయిన మోదీ గౌరవార్థం 2019 సెప్టెంబర్‌లో 'హౌడీ మోదీ' పేరిట ఆర్భాటంగా ఓ కార్యక్రమం నిర్వహించారు. అలాగే, 2020 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపును కాంక్షిస్తూ గుజరాత్ పూర్వ రాజధాని అహ్మదాబాద్‌లో నరేంద్ర మోదీ ట్రంప్‌ను లక్షలాది మంది జనం సమక్షంలో సన్మానించారు. అయితే, ఇండియాపై సుంకాల మోత మోగిస్తున్న అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు మరో పక్క 'మోదీ గొప్పవాడు' అంటూ ప్రశంసల వర్షం కురిపించడం ఉభయ దేశాల ప్రజలను మరింత అయోమయానికి గురిచేస్తున్నది. రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు, వాణిజ్య, వ్యాపార బంధాలు ఆ రెండు దేశాల పాలకుల మధ్య మిత్రుత్వం ద్వారా ముందుకు సాగవని ఇన్నాళ్లకు అమెరికా, ఇండియా పరిణామాలు నిరూపిస్తున్నాయి.

## మైసమ్మతల్లి గుడిలో కర్రపూజ

**దసరా నవరాత్రి మహోత్సవాల సన్నాహకంలో భాగంగా కార్యక్రమం**

**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయం ఆవరణలో ఆదివారం కర్రపూజ ఘనంగా నిర్వహించారు. ఈ నెల 22వ తేదీ నుండి ప్రారంభంకానున్న దసరా నవరాత్రి మహోత్సవాల సన్నాహక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ పూజలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ పూజారి పురాణం పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో కర్రపూజ నిర్వహించబడింది. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.... "మైసమ్మ తల్లి మహిమలు అపారమైనవి. ఆమెను భక్తితో కొలిస్తే సకల సౌఖ్యాలు లభిస్తాయి. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక చైతన్యం నింపుతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, వెలిగంటి సుబ్రహ్మణ్యం, ముత్యాల కోటేశ్వరరావు, కట్టా శ్రీను, చిన్న పండు, ఆటో శ్రీను, బత్తుల నాగరాజు, కిలారి సుజాత, రాఘవమ్మ, సీతమ్మ, గడదాసు శిరీష్, జ్యోతి, కళావతి, మాచవరపు లక్ష్మి, కట్టా సునీత తదితరులు పాల్గొని పూజల్లో భాగమయ్యారు.

## లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**

గాంధీ జ్ఞానం ప్రతిష్ఠానం మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీజీ ఆశయాలను ప్రస్తుత యువతరం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

గాంధీజీ సుమారు వంద సంవత్సరాల క్రితమే గ్రామ స్వరాజ్యం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి గురించి కలలు కన్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆ ఆశయాలను నిజం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఫౌండేషన్ సభ్యులు ఎమ్మెల్యే మాధవరెడ్డికి మహాత్మా గాంధీ విగ్రహాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ పులి అనిల్ కుమార్, రాజేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

**ప్రభుత్వం వారి పట్ల చిన్నచూపు మానుకోవాలి**

**ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు**

**నర్సంపేట అక్షిత ప్రతిని:**



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెక్కొండ మండల కేంద్రంలో కొల్లూరి మేరి అధ్యక్షతన నిర్వహించిన స్కావెంజర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ, సమాజంలో అత్యంత ముఖ్యమైన సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస గుర్తింపు లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కుల సవరణ చట్టం ప్రకారం వారికి నెలకు కనీసం ₹26,000 జీతం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో వీరు కీలకపాత్ర పోషిస్తున్నారని, కానీ వారికి సరైన వేతనం, గౌరవం లభించడం లేదని అన్నారు.

ప్రభుత్వం వారి పట్ల చిన్నచూపు మానుకోవాలని, వారికి రావాల్సిన జీతాలను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు. సమాన పనికి సమాన వేతనం అనే సూత్రాన్ని అమలు చేసి, పారిశుద్ధ్య కార్మికులకు తగిన గుర్తింపు, భద్రత కల్పించాలని సూచించారు.

ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చే వరకు పారిశుద్ధ్య కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి సైదాబీ, రాళ్లబండ నిర్మల, ఎండి సుభాన్ భాష, ఎండి మున్ని, ధారావత్ విజయ, పోలినేని మురళీమోహన్, ఇస్లావత్ వినోద, నైనాల పద్మ, గుగులోతు వీరమ్మ, జమాల్ల పద్మ, గారే సరళ, పాపయ్య, మంద ఉప్పలమ్మ, తడుగుల యాకలక్ష్మి, మధ్య బోయిన అనిత, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



సిపిఐ తిరుమలగిరి మండలం సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అవరోత్సవాలు తొండలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్లముల యాదగిరి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1948 సంవత్సరంకు ముందే తెలంగాణ నైజాం సంస్థానం పేరున ఒక ప్రత్యేకమైన రాజ్యాంగంగా ఆనాడు నిజాం రాజు పరిపాలించేవారు. అది నిరంకుశంగా పరిపాలన కొనసాగింది. నిజాం ప్రభు కింద దొరలు, దేశముకులు భూస్వాములు, దేశ్ పాండేలు, లక్షల ఎకరాలు వారి కింద ఉంచుకొని గ్రామాల లో వెట్టి చాకిరి, బానిసత్వం చేయించుకునేవారు. ఎవరైనా వెట్టి చేయకపోతే వారిని గుండాలతో కొట్టించేవారు. మహిళ పైన అత్యాచారం చేసేవారు. ఈ ఇబ్బందులకు కారకైన వారిని గ్రామాల్లో ప్రజలంతా కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్ర మహాసభ పిలుపునందుకొని భూమియే ప్రధానంగా భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని ప్రజలంతా గ్రామాల్లో దొరలపై తిరుగుబాటు చేసి ఆయుధాలతో పోరాటాలు చేసినారు. అట్టి పోరాటంలో కౌసల్య దేవికి వ్యతిరేకంగా ధర్మ బిక్షం, భీమిరెడ్డి నరసింహారెడ్డి, దాయం రాజిరెడ్డి, గుంతకండ్ల పిచ్చిరెడ్డి, మూల అనంతరెడ్డి, పోరెళ్ల దాసు, మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, నల్ల నరసింహ తదితరులు అందరూ పోరాటం చేసి ఇక్కడ దొరల నుండి ప్రజలకు విముక్తి చేశారు. వారి పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పంచి 3000 గ్రామాలను గ్రామా రాజ్యాలుగా విముక్తి చేశారు. 4,500 మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు వారి అమూల్యమైన ప్రాణాలు ను అర్పించారు. ఇలాంటి మహోన్నతమైన పోరాటమును కొంత మంది మతోన్మాదులు హిందువులకు మరియు ముస్లింలకు జరిగిన పోరాటంగా చరిత్రను తప్పుదారి పట్టిస్తూ ఉన్నారు. అందుకనే ఈ పోరాట చరిత్ర భావితరాలకు తెలియజేయుటకు సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ పోరాట అవరోత్సవాలను జరిపి పోరాట చరిత్రను అందరికీ తెలియజేస్తుందని అన్నారు. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు అధిక ధరను పెంచి సామాన్య ప్రజల జీవన విధానం పై పెనుబారం వేస్తున్నారని, రాజ్యాంగపరంగా ఉండవలసిన హక్కులను అనేక చట్టాలను సవరణ చేసి రైతు, కార్మిక చట్టాలను కాల రాస్తున్నారని అన్నారు. కాబట్టి చీలికల చేరిన కమ్యూనిస్టులు అందరూ కలిసి ప్రజాపోరాటాలు నిర్వహించి కమ్యూనిస్టులు ఐక్యతను చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తీపిరాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్, గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గం కార్యదర్శి మనోజ్ కుమార్, సత్తయ్య, బోండ్ల వెంకన్న, కనుక అశోక్, శ్రీరాములు, ఎండి మునిసా, రామస్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం..

**ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి**

**ఎండి. సలీం షరీఫ్ మండల విద్యాధికారి**

**కోదాడ అక్షిత ప్రతినిధి**



జడ్పీహెచ్ఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ముక్కామల జానకిరామ్, డాక్టర్ పెందం కృష్ణ కుమార్ ఫౌండేషన్ వారి జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత బడుగుల సైదులు ను శాలువా పూలమాలలతో సన్మానించడం జరిగింది. ముఖ్యఅతిథిగా కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు ఉన్నతికి ఉపాధ్యాయులు చేసిన కృషిని కొనియాడినారు అవార్డులు సన్మానాలు మరింత బాధ్యతలు పెంచుతాయని తెలిపారు. కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ వాకర్స్ క్లబ్ సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు అండగా.. ఏజేఆర్ ఫౌండేషన్ ఉండగా..!

**ప్రతి నెల వృద్ధులకు నిత్యవసరాలు అందిస్తున్న ఫౌండేషన్**



**వలిగొండ/అక్షిత న్యూస్:**

వృద్ధులకి అండగా ప్రతినెల వారి యొక్క నిత్యవసరాలను తీర్చడానికి ఏజేఆర్ ఫౌండేషన్ ముందుకు వచ్చి వారికి సరుకులను అందజేస్తున్నది. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామంలో ఎలిమినేటి జంగారెడ్డి సారథ్యంలో ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలు అందుతున్నాయి. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన గంగాధారి నర్సమ్మ, మహమ్మద్ ఖాజాబీలకి అలాగే గ్రామంలోని మరి కొంతమంది వృద్ధులకి గత మూడు సంవత్సరాలుగా వంట సామాగ్రిని అందజేస్తున్నారు. అంతేకాకుండా వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటూ అన్ని విధాల వారికి సహకారం అందిస్తున్నారు. ఇంత మంచి సేవాగుణం ఉన్న ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డికి సరుకులు అందుకున్న వృద్ధులు మా చల్లటి దీవెనలు మీపై ఉంటాయని తెలియజేస్తున్నారు.



# ఆసియా కప్‌లో
# పాక్ ఢమాల్

### టీమిండియా సూపర్ విక్టరీ

**ఆసియా కప్ 2025లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం**

**తొలుత పాకిస్థాన్ స్కోరు 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు**

**అద్భుతంగా రాణించిన భారత స్పిన్నర్లు కుల్దీప్, అక్షర్**

**25 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించిన భారత్**

**కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్**



**దుబాయ్:** ఆసియా కప్ 2025లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం చెలాయించి 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. భారత బౌలర్ల ధాటికి పాకిస్థాన్ బ్యాటర్లు చేతులెత్తేయగా, 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా సునాయాసంగా ఛేదించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. సూర్య చివర్లో సిక్స్ కొట్టి మ్యాచ్ ను ముగించడం హైలైట్ గా నిలిచింది.

దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే, వారి నిర్ణయం బెడిసికొట్టింది. ఆరంభం నుంచే భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పాక్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (3/18), అక్షర్ పటేల్ (2/18) తమ మాయాజాలంతో పాక్ మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశారు. వీరితో పాటు జస్ప్రీత్ బుమ్రా కూడా రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. ఒక దశలో పాకిస్థాన్ 100 పరుగులు చేయడం కూడా కష్టమే అనిపించింది. చివర్లో షాహీన్ అఫ్రిది కేవలం 16 బంతుల్లో 4 సిక్సర్లతో 33 పరుగులు చేయడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది.

అనంతరం 128 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. అభిషేక్ శర్మ కేవలం 13 బంతుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 31 పరుగులు చేసి పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినప్పటికీ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (47 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. తిలక్ వర్మ (31) అతనికి చక్కటి సహకారం అందించాడు. చివరకు భారత్ 15.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసి, మరో 25 బంతులు మిగిలి ఉండగానే సునాయాస విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో టోర్నీలో టీమిండియా ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది.



## చైనా గోడను దాటలేక..
## రన్నరప్‌గా లక్ష్యసేన్, సాత్విక్ జోడీ



**హాంకాంగ్:** హాంకాంగ్ ఓపెన్‌లో భారత స్టార్లు టైటిల్ వేటలో తడబడ్డారు. లీగ్ ఆసాంతం దుమ్మురేపిన లక్ష్య సేన్ ఫైనల్లో మాత్రం తేలిపోయాడు. వరుస సెట్లలో జోరు చూపించిన లీ షీ ఫెంగ్(చైనా) చేతిలో సేన్ కంగుతిన్నాడు. దాంతో.. మూడేళ్ల తర్వాత 500 సూపర్ టోర్నీ ఫైనల్ చేరిన అతడు రన్నరప్‌తో సరిపెట్టుకున్నాడు. మరోవైపు.. పురుషుల డబుల్స్‌లోనూ సాత్విక్ సాయిరాజ్ – చిరాగ్ శెట్టికి చుక్కెదురైంది. ఈ స్టార్ ద్వయం ఫైనల్లో ఓటమి పాలైంది.

సెమీఫైనల్లో ఆరో ర్యాంకర్‌కు షాకిచ్చిన లక్ష్య సేన్ ఫైనల్లో టాప్ గేర్‌లో ఆడలేకపోయాడు. ఆరంభంలో దూకుడు కనబరిచి సుదీర్ఘ ర్యాలీలతో లీ షీ ఫెంగ్‌ను తిప్పలు పెట్టిన సేన్ 9 పాయింట్లు సాధించాడు. అయితే.. ఆ తర్వాత అతడు అదే ఊపు కొనసాగించలేకపోయాడు. దాంతో.. పుంజుకున్న చైనా షట్లర్ వరుసగా స్మాష్‌లతో భారత స్టార్‌కు షాకిచ్చాడు. తొలి సెట్‌ను గెలుచుకున్న ఫెంగ్‌ను సేన్ రెండో సెట్‌లో నిలువరించే ప్రయత్నం చేశాడు. కానీ. ఒకదశలో 4–4తో స్కోర్లు సమం అయ్యాయి. కానీ, సేన్‌పై ఒత్తిడి పెంచిన చైనా ప్లేయర్ అలవోకగా మ్యాచ్ గెలుపొందాడు.

## హై జంప్ ఫైనల్లో సర్వేశ్..

### తొలి భారతీయుడిగా రికార్డు

**టోక్యో:** ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత హై జంపర్ సర్వేశ్ ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో సర్వేశ్ కుశారే కొత్త అధ్యాయాన్ని లిఖిం చాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో తన బలాన్నంతా కూడదీసుకొా ని జంప్



కుశారే చరిత్ర సృష్టించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ పోటీల్లో సత్తా చాటుతూ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. టోక్యో ఒలింపిక్స్ విజేత గియన్‌మార్కో తంబేరిని వెనక్కి నెట్టిసి పతకానికి మరింత చేరువయ్యాడు. తద్వారా భారత్ నుంచి ఈ విభాగంలో ఫైనల్ చేరిన తొలి పురుష అథ్లెట్‌గా రికార్డు నెలకొల్పాడు సర్వేశ్. జపాన్ రాజధాని టోక్యో వేదికగా జరుగుతున్న చేశాడు. ఫైనల్ అర్హతకు నిర్ధేశిం చిన 2.16 మీటర్ల ఎత్తు దూకడంలో తొలి ప్రయత్నంలో విఫలం అయినప్పటి కీ.. ఒత్తిడికి లోనవ్వలేదు సర్వేశ్. రెండో ప్రయత్నంలో 2.2 5 మీటర్ల ఎత్తు దుమికి ఫైనల్ బెర్తు సాధించాడు. సర్వేశ్‌తో కలిపి 13 మంది ఫైనల్ బెర్తు సొంతం చేసుకున్నారు. పతక వేటలో భారత స్టార్ మెరుగైన ప్రదర్శన చేయాలని యావత్ భారతం కోరుకుంటోంది.




# బిజినెస్ Business

## వాహనదారులకు ఇది కదా కావాల్సింది..

### ఈ కారు మైలేజీ 40కి.మీ.. రానున్న ఐదు బెస్ట్ కార్లు ఇవే!



**న్యూఢిల్లీ:** 2030 నాటికి మారుతి అనేక ఎస్‌యూవీలను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వీటిలో 5 కార్లు రానున్నాయి. ఒకప్పుడు మారుతి వద్ద తగినంత ఎస్‌యూవీలు అమ్మకానికి లేవు. దీని కారణంగా ఈ విభాగంలో తక్కువ అమ్మకాలపై వస్తున్న విమర్శలను మార్చడానికి కంపెనీ ఇప్పుడు మరిన్ని ఎస్‌యూవీలను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది.

**మారుతి విక్టోరియస్:**

మారుతి ఇటీవలే తన కొత్త కారు విక్టోరియస్‌ను ఆవిష్కరించింది. ఇది గ్రాండ్ విటారా కంటే దిగువన ఉంది. ఇది అరీనా డీలర్‌షిప్‌ల ద్వారా అమ్మకానికి వస్తుందని భావిస్తున్నారు. దీని ధర రూ. 10–18 లక్షల మధ్య ఉంటుంది. ఇది అనేక సాంకేతిక లక్షణాలతో వస్తుంది. ఎంపికలలో లెవల్ 2, పవర్డ్ టెయిల్‌గేట్, ఎస్‌యూవీ, డ్యూయల్–పేన్ సన్‌రూఫ్ ఉన్నాయి.

**మారుతి ఇ-విటారా:**

మారుతి తన తొలి ఎలక్ట్రిక్ కారును విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ కారు కొన్ని నెలల్లో లాంచ్ కానుంది. మారుతి ఈ కారును హార్ట్‌స్టోన్ ప్లాట్‌ఫామ్‌పై నిర్మిస్తోంది. ఈ కారు రెండు రకాల బ్యాటరీ ప్యాక్‌లతో ఫాస్ట్ ఛార్జింగ్ టెక్నాలజీకి మద్దతు ఇచ్చేలా రూపొందించింది. ఈ కారు పూర్తిగా ఛార్జ్ చేస్తే 500 కి.మీ వరకు ప్రయాణించగలదని భావిస్తున్నారు. ఈ కారును నెక్సా డీలర్‌షిప్‌ల ద్వారా విక్రయిస్తున్నారు.

**3. 7 సీట్ల గ్రాండ్ విటారా:**

మారుతి తన గ్రాండ్ విటారా కారులో 3 వరుసల సీట్లతో కూడిన 7–సీటర్ కారును పరిచయం చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ కారును మార్కెట్లో టాటా సఫారీ, మహీంద్రా ఎస్‌యూవీ 700 లకు పోటీగా విక్రయిస్తున్నారు. ఈ కారుకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని ఆశించవచ్చు. ఈ కారు కుటుంబంతో ప్రయాణించడానికి అనువైన కారు కాబట్టి, చాలా మంది ఈ కారును కొనుగోలు చేస్తున్నారు. ఈ కారుకు ఖచ్చితంగా భారీ స్పందన వస్తుందని ఆశించవచ్చు.

**మారుతి మైక్రో ఎస్‌యూవీ:**

టాటా పంచ్, హ్యుందాయ్ ఎక్స్‌టర్‌లకు పోటీగా మారుతి మైక్రో ఎస్‌యూవీ విభాగంలో కొత్త కారును విడుదల చేయాలని యోచిస్తోంది. దీని ప్రకారం, ఈ కారు 2026 లేదా 2027 ప్రారంభంలో లాంచ్ అవుతుందని తెలుస్తోంది. ప్రస్తుతం అమ్ముడవుతున్న ఎస్‌యూవీల కంటే ఈ కారు తక్కువ ధరకు అమ్ముడయ్యే అవకాశం ఉంది. అధిక మైలేజ్ కోసం మారుతి అభివృద్ధి చేస్తున్న హైబ్రిడ్ టెక్నాలజీతో ఈ కారు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలుస్తోంది. బలమైన హైబ్రిడ్‌లో ఈ కారు లీటరు పెట్రోల్‌కు 40 కి.మీ మైలేజీని ఇస్తుందని తెలుస్తోంది.

**మారుతి ఫ్రాంక్స్:**

మారుతి భారతదేశంలో ఫ్రాంక్స్ అనే కూపే–శైలి ఎస్‌యూవీని విక్రయిస్తుంది. అలాగే ఈ కారు తదుపరి అప్‌డేట్‌గా హైబ్రిడ్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ సందర్భంలో హైబ్రిడ్ ఫ్రాంక్స్ కారును భారతదేశంలోని అనేక ప్రదేశాలలో పరీక్షిస్తున్నారు. ఇది అధిక మైలేజీని అందిస్తుందని భావిస్తున్నారు. ఈ మారుతి డిజైర్ ఎగుమతి కారులో కనిపించే హైబ్రిడ్ టెక్నాలజీని పరిచయం చేస్తుంది. అందువల్ల ఇది మెరుగైన మైలేజీని ఇచ్చే వాహనం అవుతుందని భావిస్తున్నారు.

## వేల కోట్ల నష్టాల్లో ఫ్లిప్‌కార్ట్..!

**న్యూఢిల్లీ:** వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఈ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మార్చి 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.5,189 కోట్ల విస్తృత ఏకీకృత నష్టాన్ని చవిచూసింది. బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ టోఫ్లర్ పంచుకున్న డేటా ప్రకారం.. కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో రూ.4,248.3 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. ఫ్లిప్‌కార్ట్ కార్యకలాపాల ద్వారా ఏకీకృత ఆదాయం 17.3 శాతం పెరిగి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ. 82,787.3 కోట్లకు చేరుకుంది, ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.70,541.9 కోట్లుగా ఉంది. అయితే కంపెనీ ఖర్చులు కూడా దాదాపు అదే వేగంతో పెరిగాయి. ఈ సంవత్సరంలో మొత్తం ఖర్చులు 17.4 శాతం పెరిగి రూ.88,121.4 కోట్లకు చేరుకున్నాయి.

స్టాక్–ఇన్–ట్రేడ్ కొనుగోలు అతిపెద్ద వ్యయ డ్రైవర్, ఇది 25లో రూ.87,737.8 కోట్లకు పెరిగింది, ఇది అంతకు ముందు సంవత్సరం రూ.74,271.2 కోట్లుగా ఉంది. దాని ఆర్థిక వివరాల ప్రకారం.. ఆర్థిక ఖర్చులు కూడా దాదాపు 57 శాతం పెరిగి రూ.454 కోట్లకు చేరుకున్నాయి. ఈ–కామర్స్ మార్కెట్ ప్లేస్‌ను నిర్వహిస్తున్న ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ సంవత్సరంలో తన నష్టాలను తగ్గించుకోగలిగింది.

2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.1,494.2 కోట్ల నికర నష్టాన్ని నివేదించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2,358.7 కోట్ల నష్టం కంటే తక్కువ. స్వతంత్ర ప్రాతిపదికన దాని నష్టాలు రూ.1,568.6 కోట్లుగా ఉన్నాయి, ఇది గత సంవత్సరం రూ.2,296.2 కోట్లుగా ఉంది. ఆర్థిక డేటా ప్రకారం.. ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ఆర్థిక సంవత్సరం




2025లో రూ.20,746 కోట్ల ఆదాయాన్ని నివేదించింది, ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.18,187.7 కోట్ల నుండి 14 శాతం పెరుగుదలను నమోదు చేసింది. మొత్తం ఖర్చులు రూ.22,315 కోట్లుగా నివేదించింది. ఏకీకృత ప్రాతిపదికన, కంపెనీ ఆదాయాలు రూ.20,807.4 కోట్లకు పెరిగాయి. ఇది గత సంవత్సరం రూ.18,241.6 కోట్లుగా ఉంది.

## స్థిరంగా బంగారం ధరలు..

**న్యూఢిల్లీ:** బంగారం కొనాలనుకునే వారికి షాక్. బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 14న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 11, 170కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 01, 900కి చేరింది.



ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 11, 300కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 02, 050కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 11, 170కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 01, 900కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే స్థిరంగా ఉన్నాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900, విజయవాడలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900, ఢిల్లీలో రూ. 1, 11, 300, రూ. 1, 02, 050, ముంబైలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900, వడోదరలో రూ. 1, 11, 200, రూ. 1, 01, 950, కోల్‌కతాలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900, చెన్నైలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900, బెంగళూరులో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900, కేరళలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900, పుణెలో రూ. 1, 11, 170, రూ. 1, 01, 900, ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి), హైదరాబాద్‌లో రూ. 1, 43, 000, విజయవాడలో రూ. 1, 43, 000, ఢిల్లీలో రూ. 1, 33, 000, చెన్నైలో రూ. 1, 43, 000, కోల్‌కతాలో రూ. 1, 33, 000, కేరళలో రూ. 1, 43, 000, ముంబైలో రూ. 1, 33, 000, బెంగళూరులో రూ. 1, 33, 000, వడోదరలో రూ. 1, 33, 000, అహ్మదాబాద్‌లో రూ. 1, 33, 000గా ఉన్నాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## యాత్ర దానం చేసేందుకు దాతలు ముందుకు రావాలి

**మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :**

ఆర్థికంగా వెనుకబడిన పేదలు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థుల కోసం యాత్ర దానం చేయడానికి దాతలు ముందుకు రావాలని మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ఆదాయాన్ని పెంచుకునే చర్యల్లో భాగంగా ఎండీ సజ్జనర్ ఆదేశాలతో టూర్ ప్యాకేజీలు, యాత్ర దానం వంటి కార్యక్రమాలను సంస్థ అమలు చేస్తోందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, సేవా భావం కలిగిన నాయకులు, సామాజిక సేవలలో ఆసక్తి ఉన్న వారు పేదల కోసం తీర్థ యాత్రలు, విద్యార్థుల కొరకు విజ్ఞాన, విహార యాత్రల కొరకు యాత్ర దానం చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. బస్ యాత్రలను వారం రోజుల ముందుగానే బుక్ చేసుకోవాలన్నారు. పేదలు, వృద్ధులు, వికలాంగులు తమ జీవితంలో ఒకసారి అయినా తీర్థయాత్ర చేయాలనే ఆశతో ఎదురుచూస్తుంటారని, అలాంటి వారికి సహాయంగా ఈ యాత్ర దానం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సంస్థ ఆదాయం కూడా పెరుగుతుందని, అదే సమయంలో సమాజానికి లభిస్తుందని ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సంతృప్తి పేర్కొన్నారు. దాతలు, సేవా సంస్థలు, సామాజిక సేవాపరులు ముందుకు వచ్చి పెద్ద సంఖ్యలో యాత్ర దానం చేయాలని పిలుపునిచ్చారు.మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు లను సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా ఫోటోటేక్ ట్రేడ్ షో పోస్టర్ ఆవిష్కరణ



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

ఈ నెల 19,20,21 న హైదరాబాద్ లోని నార్సింగ్ లో జరిగే ఫోటో టేక్ ట్రేడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరుతూ తిరుమలగిరి మండల కేంద్రంలోని చౌరస్తా లో ఫోటో టేక్ టెడ్ షో పోస్టర్ ను ఎస్సై వెంకటేశ్వర్లు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజితో వస్తున్న కెమెరాలతో ఫోటో గ్రాఫర్ దినదినం అభివృద్ధి చెందాలని,మండలంలోని ఫోటో గ్రాఫర్లకు స్థానిక పోలీసులు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా మాజీ కోశాధికారి లాలు, మండల అధ్యక్షులు సుంకరి సుధీర్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి సన్నీ, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, ఉపాధ్యక్షులు పర్శరాములు, కుటుంబ భరోసా ఇంచార్జి అర్జున్, సీనియర్ ఫోటో గ్రాఫర్ లు బానోతు కిష్టు నాయక్, గంగాధర్, యాదగిరి,అశోక్,వెంకట్, శ్యామ్, శ్రీను, రామేష్, శ్రీను, కుషిల్, రమేష్, హరీష్,జియా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మోషే మృతి బాధాకరం లక్ష్మీనారాయణ రెడ్డి.



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

మండల పరిధిలోని చాకిరాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు,ఎమ్మార్పీఎస్ నాయకుడు మిట్టగనుపుల మోష మృతి చెందటం బాధాకరమని టిపిసిసి డెలిగేట్ సభ్యులు ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతలకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు.జ్వరంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాగా ఆదివారం నివాసంలో మోష మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి స్నేహితుడిగా ఆప్యాయతగా పలకరిస్తూ అందరి నోట మెలిగే మోషే అకస్మాత్తుగా మృతి చెందటం బాధాకరమన్నారు. వారి కుటుంబాని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.వారి వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజ్,మాజీ వైస్ ఎంపీపీ దేవబత్తిని వెంకటనరసయ్య, గ్రామ మాజీ సర్పంచ్ యాతాకుల వీరస్వామి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,గుజ్జా అంజి,పాతకోట్ల నాగేశ్వరావు, పులి లక్ష్మణ్,నూకపంగు వెంకటేశ్వర్లు,మీసాల శ్రీను,దున్న లింగయ్య, రెడ్డి సైదులు,శ్యామ్ ఏసుబాబు, దున్న శ్రీకాంత్, శ్రీను, సందీప్, పందిటి నవీన్ కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ బీఎస్పీ ఎమ్మార్పీఎస్ పార్టీ నాయకులు కుల సంఘం నాయకులు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## సెప్టెంబర్ 17న జన్మదిన వేడుకలు జయప్రదం చేయండి

**బిజెపి మండల అధ్యక్షుడు పొగర్తి సుధాకర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సెప్టెంబర్ 17 న ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన సంద్భంగా నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నరేంద్రమోడీ జన్మదినం కార్యక్రమం నేలకొండపల్లి మండలంలో ఘనంగా నిర్వహించాలని చెర్వుమధరం గ్రామములో బూత్ స్థాయి సమవేశం లో మాట్లాడారు.ఈ కార్ర్యమంలో బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మన ప్రియతమ ప్రధాని ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.దేశ రక్షణకు వారు చేసిన కృషి మర్వలేదని అన్నారు. రాష్ట్ర జిల్లా స్థాయి పిలుపు మేరకు నరేంద్రమోడి పుట్టిన రోజు సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని బూత్ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు మండల నాయకులు సయ్యద్ మోహినుద్దిన్ గెల్లా నాగసాయి కొండ హర్షవర్ధన్ నాయకులు గెల్లా గిరి గెల్లా ప్రవీణ్ బిందు నాగార్జున తేజవాత్ శ్రీనివాస్ కొండా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతపై ప్రశ్నార్థకం..?

**ప్రముఖ విద్యాసంస్థల లాలూచితనం విద్యార్థుల ప్రాణాలకే ముప్పు**

**లక్షల్లో ఫీజులు వసూలు**

**సౌకర్యాలు మాత్రం శూన్యం**

**కాలేజి బస్సుల్లో రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా లెక్కకు మించిన విద్యార్థుల ప్రయాణం**




**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో విద్యార్థుల భద్రతపై పెద్ద ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రముఖ విద్యాసంస్థలైన నలంద, వివేకావర్ధిని కాలేజీల యాజమాన్యం తీరుపై తల్లిదండ్రులు, ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే..

### లెక్కకు మించి విద్యార్థుల రవాణా

కాలేజీలు వాగ్దానం చేసిన సురక్షిత రవాణా సదుపాయాలు వాస్తవానికి విరుద్ధంగా మారాయి. బస్సుల్లో సీట్ల సామర్థ్యాన్ని మించి విద్యార్థులను ఎక్కించడం వలన ప్రతి రోజు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రవాణా శాఖ నిబంధనలను విస్మరించి ఈ విధంగా విద్యార్థులను తరలించడం గంభీరమైన నిర్లక్ష్యమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఫీజులు లక్షల్లో సదుపాయాలు శూన్యం

తల్లిదండ్రుల వద్ద నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యార్థులకు తగిన సదుపాయాలు అందించలేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సౌకర్యాలు, భద్రత అనే అంశాలు గాల్లో కలిసిపోయి కేవలం లాభాపేక్షే లక్ష్యంగా కాలేజీ యాజమాన్యం వ్యవహరిస్తోందని విమర్శకుల అభిప్రాయం.

### తల్లిదండ్రుల ఆవేదన

"ఇంత భారీ ఫీజులు వసూలు చేసి కనీసం సురక్షితమైన బస్సు ప్రయాణం కూడా కల్పించలేకపోతే ఆ కాలేజీల నిర్వహణ ఏం చేస్తున్నది? రేపు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?" అంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తాము ఇబ్బందులు పడుతూ ఫీజులు చెల్లిస్తున్నామే తప్ప పిల్లల ప్రాణాలతో ఆటలాడమని ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### అధికారుల జోక్యం కావాలి

కాలేజీ బస్సుల్లో నిబంధనలు ఉల్లంఘించి విద్యార్థులను తరలిస్తున్న విషయంపై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను సీజ్ చేసి, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

ఆదివారం వనపర్తి పట్టణం ఆర్.జి గార్డెన్‌లో మునీర్ కూతురు వివాహ వేడుక జరిగింది. ఈ వివాహానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగారు.తరువాత పెద్దమందడి మండలం జగత్పల్లి గ్రామానికి చెందిన శేషు, శారదల కుమార్తె చిన్నారి కీర్తన పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని దీవించారు.

అనంతరం జగత్పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు గట్టు యాదవ్ ఇంట్లో కూర్చుని పలు అంశాలపై స్థానిక నాయకులతో చర్చించారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## బిజెపి మియాపూర్ 108వ డివిజన్ ఎస్సీ మోర్చానూతన కమిటీ ఏర్పాటు.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ అధ్యక్షతన, 2025 సెప్టెంబర్ 13వ తేదీన మియాపూర్‌లో ఎస్సీ మోర్చా 108వ డివిజన్ నూతన పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మియాపూర్డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,జిల్లా సెక్రటరీ పారునంది మాణిక్ రావు లతో తో పాటు సీనియర్ నాయకులు విజేందర్ సింగ్, నాగులు, శ్రీనివాస్, గుండె గణేష్ ముదిరాజ్, ప్రభాకర్, శివారెడ్డి, జయమ్మ, చందు తదితరులు పాల్గొన్నారు.

**నూతనంగా ఏర్పడిన ఎస్సీ మోర్చా డివిజన్ పూర్తిస్థాయి కమిటీ సభ్యులు:**

సదుల ప్రశాంత్, రాగిణి కృష్ణ కుమార్, పత్తి మహేష్, గొల్లకుంట మహేందర్, పాశ్వాన్ రాహుల్, కల్లెం భాస్కర్, కడమంచి నరేష్, బావురి సురేష్ కుమార్, సల్ల మచ్చ గిరి, కడమంచి శ్రీను, సల్ల భాష, బావురి పప్పారాం, కొండపల్లి సమ్మయ్య, సిరిపాటి ప్రశాంత్, తూర్పాటి మచ్చ గిరి, మోతే సంపత్, సిరిగిరి కనకరాజు, కడమంచి సోమయ్య, బావురి ప్రేమా రామ్, కల్లెం ఫకీర్, బావురి నేకారాం, చల్ల ప్రభాస్, కడమంచి రాములు, కడమంచి భాస్కర్, కల్లెం బాబు, కల్లెం శివ, కడమంచి కార్తీక్, కడమంచి నాగార్జున, సిరిగిరి రమేష్, కల్లెం యాదగిరి, పత్తి రవి, కడమంచి మహేష్, చల్ల వీరస్వామి లు నియామకం అయ్యారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలు, ఎస్సీ వర్గాల అభివృద్ధి, బలమైన నాయకత్వం కోసం కొత్త కమిటీ బృందం కృషి చేస్తుంది అని ఈ సందర్భంగా తెలిపారు.

## 1969 - 70 ఎస్ ఎస్ సి తిరుమలగిరి జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సమావేశం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నాడు 1969 – 70 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమావేశం, మూల సోమిరెడ్డి తిరుమలగిరి మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జడ్పి హెచ్ ఎస్ హెచ్ ఎం దామెర శ్రీనివాస్ పాల్గొనగా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు దశరథ రెడ్డి మూల అమృత రెడ్డి మంద పద్మా రెడ్డిలను సార్ వాళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులుకోదూరు సరళాదేవి మూల మోహన్ రెడ్డి, సంకేపల్లి నరసింహారెడ్డి, ఆర్ వెంకటరమణారావు నిర్మాల మల్లయ్య వై మదనాచారి . అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కోదూరు సరళా దేవి మైక్ సెట్, సంకే పల్లి నరసింహారెడ్డి వాటర్ ప్లాంట్ ను బహుకరించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత అనుభవాలను బాల్య అనుభవాలను నెమరు పి వేసుకొని తమ జీవిత అనుభవాలను పంచుకున్నారు.

## అభయాంజనేయ దేవాలయానికి షెడ్డు నిర్మాణానికి భూమి పూజ



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకులు ఘూదగోని చక్రధర్ గౌడ్ తన సొంత డబ్బులతో నంగునూర్ గ్రామ పురాతన దేవాలయం అభయాంజనేయ స్వామి దేవాలయనికి షెడ్డు నిర్మాణం చేస్తున్నారు. నిర్మాణా కమిటీ మెంబెర్ గోనేపల్లి శివప్రసాద్ చక్రధర్ గౌడ్ ను అడిగిన వెంటనే సహకరించిన ఆయనకు నంగునూర్ గ్రామ ప్రజల తరుపున ధన్యవాదములు తెలియజేసారు. ఆంజనేయ స్వామి దర్శనం చేసుకొని షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు హనుమంత రెడ్డి చక్రధర్ గౌడ్ ను శాలువాతో సత్కరించారు. చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ నంగునూర్ మండలం లో చాలా సేవ కార్యక్రమలు చేసాము. ఇక పైన కూడా చేస్తాము అని దేవుడు ఇచ్చిన దాంట్లో ప్రజా సేవకు మరియు దైవ కార్యాలకు ఖర్చు పెట్టడం తృప్తిని ఇస్తుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు సన్నద్ధం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

హిందూ ఉత్సవ సమితి మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో జరిగే దసరా ఉత్సవాలు గత 27 సంవత్సరాల నుండి దిగ్విజయంగా నిర్వహించుకొని ప్రజల, పెద్దల ఆశీస్సులతో వచ్చే 28వ సంవత్సరాల సంబరానికి ఆదివారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ని హిందూ ఉత్సవ సమితి మిర్యాలగూడ శాఖ తరపున కలిసి ఆహ్వానించారు. ఈ నెల 17న ఉదయం ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో జరిగే ప్రత్యేక పూజలో అక్టోబర్ 2న జరిగే దసరా ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరి శ్యామ్, దేశిడి శేఖర్ రెడ్డి, బండారు ప్రసాద్, జానకిరామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి,పోరెడ్డి శ్రీను, చిల్లంచర్ల అభి, గుండ్లపల్లి శ్రీకాంత్, అజయ్, భాషిపాక శంకర్, పృథ్వీలు పాల్గొన్నారు.

'కాంతార చాప్టర్ 1'

## ప్రీమియర్స్‌పై భారీ ప్లాన్..

శాండల్‌వుడ్‌లో కొత్త ట్రెండ్ స్టార్ట్?



**మూ**డు సంవత్సరాల క్రితం విడుదలైన 'కాంతార' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో అందరికీ తెలిసిందే. కేవలం రూ.15 కోట్ల బడ్జెట్‌తో తీసిన ఈ చిత్రం, వరల్డ్‌వైడ్‌గా రూ. 400 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి సంచలనం సృష్టించింది. ఇప్పుడు ఆ సినిమాకి ప్రీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'కాంతార చాప్టర్ -1' మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాకు రిషబ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన హీరోగా కూడా నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మేకర్స్ అక్టోబర్ 2న సినిమా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీంతో ప్రమోషన్స్‌ను కూడా స్టార్ట్ చేయాలని నిర్ణయించారు.

ఇప్పుడు మేకర్స్ ఈ సినిమాకి సంబంధించి భారీ ప్లాన్ చేస్తున్నారు. అక్టోబర్ 1వ తేదీన, సాయంత్రం 7 గంటలకు వరల్డ్ వైడ్‌గా ప్రీమియర్ షోలు వేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఇది జరిగితే, కన్నడ ఇండస్ట్రీలో ప్రీమియర్స్ నిర్వహించిన తొలి భారీ సినిమా ఇదే అవుతుంది. తెలుగు, తమిళ సినిమాల్లో ఇప్పటికే ప్రీమియర్స్ మంచి ఫలితాలివ్వగా, ఆ ట్రెండ్‌ను ఈ మూవీ ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 'కాంతార చాప్టర్ 1'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ట్రైలర్ విడుదలైతే ఈ క్రేజ్ ఇంకాస్త పెరుగుతుంది. ఇక ప్రీమియర్ షోల ద్వారా మంచి టాక్ వస్తే, సినిమా విడుదల రోజు నుంచే బ్లాక్ బస్టర్ హిట్ దిశగా వెళ్లే అవకాశం ఉంది. దీంతో స్పెషల్ షోలు కూడా కలెక్షన్లకు బాగా హెల్ప్ అవుతాయి. ఇప్పటి వరకు మేకర్స్ ప్రీమియర్ షోలపై అధికారికంగా ప్రకటించలేదు. కానీ సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఇది ఖచ్చితమేనని టాక్. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్మెంట్ రానుంది. మరోవైపు నార్త్ అమెరికాలో 50కి పైగా ఐమాక్స్ స్క్రీన్స్‌లో ఈ చిత్రాన్ని మల్టిపుల్ లాంగ్వేజెస్‌లో విడుదల చేయనున్నట్టు తెలుస్తుంది. 'కాంతార చాప్టర్ 1' చిత్రం శాండల్‌వుడ్‌లో సరికొత్త రికార్డులు తిరగరాయడం ఖాయంగా కనిపిస్తుంది.

## 'మిరాయ్' బాక్సాఫీస్ సునామీ..

రెండు రోజుల్లోనే 55.60 కోట్లు



**తే**జ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాస్తోంది. విడుదలైన రెండు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 55.60 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించింది. 'హనుమాన్' సినిమాతో పాన్-ఇండియా స్టార్‌గా మారిన తేజ సజ్జ 'మిరాయ్'తో మరోసారి తన స్టార్‌డమ్‌ను నిరూపించుకున్నారు. సెప్టెంబర్ 12న విడుదలైన 'మిరాయ్' తొలి రోజు నుంచే అద్భుతమైన వసూళ్లను రాబడుతుంది. సినిమా మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 27.20 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించిన ఈ చిత్రం రెండో రోజు రూ. 28.40 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించింది. దీంతో రెండు రోజుల్లోనే ఈ చిత్రం రూ.50 కోట్ల మార్క్‌ను దాటడం విశేషం. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై సుమారు రూ. 60 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. 'మిరాయ్' సినిమాకు విజువల్స్, కథ, మరియు నటీనటుల నటనకు మంచి స్పందన రావడంతో, వారాంతంలో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది.

# మిరాయ్ సినిమాతో సెన్సేషన్..

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకు పోతున్న సినిమా మిరాయ్. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ప్రస్తుతం ఈ సినిమాలో నటించిన హీరోయిన్ రితికా నాయక్ గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ప్రస్తుతం తేజ సజ్జా నటించిన మిరాయ్ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇందులో మంచు మనోజ్, శ్రియా కీలకపాత్రలు పోషించారు. అలాగే కథానాయికగా రితికా నాయక్ అదరగొట్టింది. అందం, అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. దీంతో ఆమె గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ సెర్చ్ చేస్తున్నారు. 27 అక్టోబర్ 1997న ఢిల్లీలోని ఒక మధ్యతరగతి ఒడియా కుటుంబంలో జన్మించింది ఈ అమ్మడు. ఢిల్లీ పోలీస్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించి, ఆపై మాస్టర్స్ కోసం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చేరింది. 2019లో, రితిక ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ సీజన్ 12 గెలుచుకుంది. ఆ తర్వాత మోడలింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. 2022 లో విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. 2023లో హాయ్ నాన్న చిత్రంలో నాని కూతురి పాత్రలో కనిపించింది. ఇటీవల విడుదలైన తెలుగు ఫాంటసీ చిత్రం మిరాయ్‌లో కథానాయికగా కనిపించింది. ఇందులో విభ పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఆమె నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు మేకర్స్. మిరాయ్ చిత్రంలో తేజ సజ్జా, మంచు మనోజ్, శ్రియ కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్‌లు నిర్మించారు. ఈ చిత్రంలో జయరామ్, జగపతి బాబు, రాజేంద్రనాథ్ జుట్షి, పవన్ చోప్రా ముఖ్య పాత్రలలో కనిపించారు.



బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న బెల్లంకొండ

## 'కిష్కిందపురి'



**టా**లీవుడ్‌లో యువ హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్న బెల్లంకొండ శ్రీనివాస్‌కు తాజాగా విడుదలైన 'కిష్కిందపురి' చిత్రం అద్భుతమైన విజయాన్ని అందించింది. వివిధ జానర్‌లలో సినిమాలు చేస్తూ వెళ్తున్న బెల్లంకొండ శ్రీనివాస్.. గతంలో 'జయ జానకి నాయక'తో యాక్షన్ ఎంటర్టైనర్‌గా, 'రాక్షసుడు'తో సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను మెప్పించారు. ఇప్పుడు 'కిష్కిందపురి'తో హారర్ జానర్‌లో అదరగొట్టారు.

సెప్టెంబర్ 12న విడుదలైన 'కిష్కిందపురి' చిత్రం మొదటి రోజు నుంచే సూపర్ హిట్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ సినిమా విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ మార్కును దాటేసి టాలీవుడ్‌లో ఒక సంచలనంగా నిలిచింది. పక్కా హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు మౌత్ టాక్ బాగా కలిసొచ్చింది. మొదటి రోజు 50 వేల టికెట్లు అమ్ముడవగా.. రెండో రోజు ఏకంగా 75 వేల టికెట్లు అమ్ముడయ్యాయి. ఇటీవలి కాలంలో టాలీవుడ్‌లో హారర్ సినిమాలు ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేకపోతున్నాయి. అలాంటి సమయంలో 'కిష్కిందపురి' మంచి కథ, కథనంతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చిందని చెప్పవచ్చు. సినిమా కథనంలో అనవసరమైన హంగులు లేకుండా అనుకున్న పాయింట్‌ను స్పష్టంగా తెరపై చూపించడంలో చిత్ర బృందం సక్సెస్ అయింది. ఈ సినిమాలో హీరోగా బెల్లంకొండ శ్రీనివాస్ కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చారని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. సినిమా ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు సినిమాను తన భుజాలపై మోశారు. ముఖ్యంగా సినిమా క్లైమాక్స్‌లో ఆయన నటన సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యేందుకు ప్రీమియర్ల నుంచి హౌస్‌ఫుల్ షోల వరకు బెల్లంకొండ చురుగ్గా ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో బెల్లంకొండ.. తన తదుపరి సినిమాలు 'టైసన్ నాయుడు' మరియు 'హైందవ' కూడా ప్రేక్షకులను తప్పకుండా మెప్పిస్తాయని తెలిపారు. ఈ రెండూ వేర్వేరు జానర్‌లలో ఉంటాయని కూడా ఆయన పేర్కొన్నారు. నేడు వీకెండ్ కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ 'కిష్కిందపురి' హౌస్ ఫుల్ షోలతో దూసుకుపోతోంది.

## రామోజీ ఫిల్మ్ సిటీలో ఎస్ఎస్ఎంబీ29..

మొదలైన కొత్త షెడ్యూల్



**సూ**పర్ స్టార్ మహేశ్ బాబు, ఎస్.ఎస్. రాజమౌళిల కాంబినేషన్‌లో వస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం ఎస్ఎస్ఎంబీ29 షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కెన్యా అడవుల్లో యాక్షన్ సన్నివేశాలను పూర్తి చేసుకున్న చిత్రబృందం, ఇప్పుడు హైదరాబాద్‌కు చేరుకుంది. ఈ షెడ్యూల్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించినట్లు సమాచారం. సుమారు రూ. 50 కోట్లతో నిర్మించిన ఈ సెట్ కాశీ నగరాన్ని పోలి ఉందని, ఇందులో నదీ తీరాలు, ఘాట్‌లు, పురాతన దేవాలయాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఈ సెట్‌లో మహేశ్ బాబుతో పాటు ఇతర ప్రధాన నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ అక్టోబర్ 10 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ చిత్రానికి 'గ్లోబ్ ట్రాటర్' అనే టైటిల్‌ను జోడించినట్లు తెలుస్తోంది. మహేశ్ బాబు ఈ సినిమాలో ప్రపంచాన్ని చుట్టేసే సాహసికుడిగా కనిపించనున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా 2026 చివరిలో విడుదలయ్యే అవకాశం ఉండగా.. ఈ ఏడాది నవంబర్‌లో సినిమా టీజర్ విడుదల కానుంది.



## దిశా పటాని ఇంటిపై కాల్పులు..

**బా**లీవుడ్ నటి దిశా పటాని వార్తల్లో నిలిచింది. దీనికి ప్రధాన కారణంగా కొత్త సినిమాలు కాదు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలోని ఆమె ఇంటిపై కాల్పులు జరిగాయి. శుక్రవారం ఉదయం జరిగిన ఆమె కుటుంబంతో పాటు అభిమానులను షాక్‌కు గురి చేసింది. ఈ ఘటనపై ఇప్పటి వరకు దిశా పటాని స్పందించలేదు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. ఇది కాస్త వైరల్‌గా మారింది. కాల్పుల ఘటన జరిగిన రెండురోజుల తర్వాత దిశా పటాని.. న్యూయార్క్ ఫ్యాషన్ వీక్‌కు సంబంధించి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఫొటోలు షేర్ చేసింది. కాల్పుల ఘటనతో కుటుంబం ఆందోళనకు గురైంది. పోలీసులు అన్ని



చర్యలు తీసుకుంటున్నారని తండ్రి జగదీష్ పటాని స్పష్టం చేశారు. అయితే, ఆమె కుటుంబం ఇప్పటికీ కాల్పుల ఘటనతో భయపడుతున్నది. అభిమానులు దిశ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. చాలా మంది యూజర్లు గోల్డీ బ్రార్, రోహిత్ గోదారాను గుర్తు చేస్తున్నారు. బరేలీలోని సివిల్ లైన్స్ ప్రాంతంలో ఉన్న దిశా పటాని ఇంటి వెలుపల ఇద్దరు గుర్తు తెలియని దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. కాల్పులు చాలా తీవ్రంగా ఉండటంతో ఆ ప్రాంతంలో గందరగోళం నెలకొంది. దాదాపు ఎనిమిది నుంచి పది రౌండ్ల పాటు క్పాలులు జరిపారు. కాల్పుల శబ్దం చాలాదూరం వినిపించిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దిశ తండ్రి జగదీష్ సైతం కాల్పులను ధ్రువీకరించారు. ఈ ఘటనపై పోలీసులు, ఎస్ఎస్పీ, ఏడీజీ స్థాయి అధికారులు స్వయంగా దర్యాప్తు చేస్తున్నారని జగదీష్ తెలిపారు. గోల్డీ బ్రార్, రోహిత్ గొదారా ఈ కాల్పులు తమ పనేనన్నారు. మతపరమైన మనోభావాలను దెబ్బతీసినందుకు ఇలా చేయాల్సి వచ్చిందంటూ సందేశాన్ని విడుదల చేశారు. ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని.. భవిష్యత్‌లో మతాన్ని, సాధువులను అవమానిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అయితే, దీని వెనుక ఎవరున్నారో పోలీసులు ఇంకా స్పష్టం చేయలేకపోయారు. వాస్తవానికి దిష సోదరి ఖుష్బూ పటానీకి గతంలో ఓ వీడియోలో అనిరుద్ధాచార్య మహారాజ్ అనే ఆధ్యాత్మిక లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను విమర్శించారు. కొందరు ట్రోలర్లు ఆ వీడియోతో ప్రేమానంద మహారాజ్‌పై ఉన్నాయంటూ తప్పుడు ప్రచారం చేశారు. తాను అనిరుద్ధాచార్యపై మాత్రమే కామెంట్స్ చేశానని.. ప్రేమానంద్ మహారాజ్‌పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ క్రమంలోనే దిష ఇంటి వద్ద కాల్పులు జరిగినట్లుగా భావిస్తున్నారు.

బ్లూ చీరలో మైండ్ బ్లాక్ చేస్తున్న

## వయ్యారి నభా నటేష్..

ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే క్లిక్ అయిన హీరోయిన్ నభా నటేష్. 2018లో సుధీర్ బాబు నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయమైంది అందాల భామ నభా నటేష్. అంతకు ముందు కొన్ని కన్నడ సినిమాల్లో మెరిసిందీ అందాల తార. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైందీ అందాల తార. ఇస్మార్ట్ శంకర్ తన అందం నటనతో ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. డిస్కో రాజా, అదుగో, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో తదితర సినిమాల్లో నటా నటేష్ అభినయానికి మంచి మార్కులు పడ్డాయి. కానీ ఆ సినిమాలేమీ హిట్ కాలేదు. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి. అదే సమయంలో ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు తిరిగి కోలుకొని వరుసగా సినిమాలను లైనప్ చేసింది. కానీ ఈ అమ్మడు ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం దక్కించుకోలేకపోతోంది. చివరిగా డార్లింగ్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతోంది. ఓ రేంజ్‌లో అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిస్తుంది. ఆఫర్స్ అందుకోవడంలో వెనకబడిన అందాలతో అభిమానులను కవ్వించడంలో మాత్రం ఈ భామ తోపే.. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే యాక్సిడెంట్ కారణంగా సినిమాలకు దూరమైన ఈ వయ్యారి.. కొన్నాళ్లు సినిమాలకు దూరమయ్యింది. ప్రస్తుతం బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటూ బిజీగా ఉంటుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. హీరోయిన్ నభా నటేష్. ప్రస్తుతం యంగ్ హీరో నిఖిల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న స్వయంభు చిత్రంలో నటిస్తుంది. ఇందులో సంయుక్త మీనన్ సైతం కథానాయికగా నటిస్తుంది.



# కొత్తగూడెంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ

**రాజ్యాంగబద్ధంగా మాకు లభించిన హక్కులను ఎవరూ తాకలేరు**

**లంబాడీ జేఏసీ స్పష్టం**

**కోయ సోదరులు తప్పుదారి పట్టకండి**

**రాజకీయ కుట్రలకు లోనవ్వొద్దు**

**కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ఖండన**

భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత న్యూస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదివారం లంబాడీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ మహా ర్యాలీ ఘనంగా జరిగింది. లక్ష్మీదేవిపల్లి మార్కెట్‌యార్డ్ నుండి ప్రారంభమైన ర్యాలీ సూపర్‌బజార్, బస్టాండ్, పోస్ట్‌ఆఫీస్ సెంటర్ మీదుగా సాగి అంబేద్కర్ విగ్రహం వద్ద ముగిసింది. అనంతరం నేతలు విగ్రహానికి పూలమాలలు సమర్పించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ …"భారత రాజ్యాంగం మాకు ఇచ్చిన హక్కు ఆధారంగానే లంబాడీలు ఎస్టీ జాబితాలో ఉన్నారు. ఇది సక్రమం, అక్రమం కాదు. కోయ





సోదరులు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. ఇప్పటికే తెలంగాణ హైకోర్టు కూడా ఈ కేసును కొట్టివేసింది. కాబట్టి మన మధ్య విభేదాలు సృష్టించే రాజకీయ కుట్రలకు లోనవ్వకండి" అని పిలుపునిచ్చారు.లంబాడీల మనోభావాలను దెబ్బతీసే విధంగా తరచూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఇకపై సహించబోమని హెచ్చరించారు.

**కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు**

జేఏసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు."లంబాడీలు అక్రమంగా వచ్చారని, సక్రమంగా వచ్చారని ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం దారుణం. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని నమ్ముతారు. అయితే అదే రాజ్యాంగం ఇక్కడ అమలవ్వడం లేదా? ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుంటే ఆత్మగౌరవ పోరాటాలు ఆగవు" అని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వైపు ఆదివాసీలతో, ఇంకో వైపు లంబాడీ నేతలతో సమావేశాలు జరపడం సమస్య పరిష్కారం చేయడం కాకుండా మరింత పెంచుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ లోనే భిన్న స్వరాలు వినిపిస్తున్నాయంటూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాపూరావు పాత్రపై సందేహాలు వ్యక్తం చేశారు. "గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయించే వరకు పోరాటం ఆగదు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కేటాయించే నిధులు పక్కదారి పట్టకుండా గిరిజన అభివృద్ధికి వినియోగించాలి. అన్నదమ్ములుగా కలిసి గిరిజనుల హక్కుల కోసం యుద్ధం చేద్దాం" అని పిలుపునిచ్చారు

## సర్వీస్ రోడ్డు ఏర్పాటుకై నేడు చలో ఖమ్మం కలెక్టరేట్

సత్తుపల్లి, అక్షిత న్యూస్:



పెనుబల్లి మండలం పాత కారాయిగూడెం-కొత్త కారాయిగూడెం రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు కావాలని రహదారికి చిన్న వంతెనలు నిర్మించడంతో వ్యవసాయ పనులకు ట్రాక్టర్,వరి కోత యంత్రాలు వెళ్ళటం లేదని ఆయకట్టు రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే కొరకు సాగులో ఉన్న భూములను తక్కువ ధరకే ప్రభుత్వానికి ఇచ్చే సందర్భంలో కుదిరిన ఒప్పందం ప్రకారం హైవే అథారిటీ అధికారులు రైతులకు ఇచ్చిన మాట తప్పడం వలన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ నేతృత్వంలో ఆయకట్టు రైతులతో ఖమ్మం కలెక్టర్ ని నేరుగా కలిసి ఈ సమస్య శాశ్వత పరిష్కారానికై నేడు సత్తుపల్లి నియోజకవర్గం నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్డు బాధిత రైతులతో భారీర్యాలీ ఉంటుంది అని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి తెలిపారు.ఈ కార్యక్రమం పెనుబల్లి రైతులతో మమేకమై,కల్లూరు మండలం నుండి మధ్యాహ్నం 1:00 గంటలకు స్థానిక మార్కెట్ యార్డ్ నుండి తల్లాడ రైతులను కలుపుకొని భారీర్యాలీతో ఖమ్మం కలెక్టరేట్ కు చేరుకుంటుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రియాశీలక బాధ్యులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మనవి చేస్తున్నాము అన్నారు.

## టి స్టాల్‌ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి అక్షిత ప్రతినిధి :



పెద్దమందడి మండలం వెలటూర్ న్యూ ఎస్సీ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన టి స్టాల్‌ను ఆదివారం ఉదయం మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, కాలయాపన చేయకుండా జీవనోపాధిగా టి స్టాల్ ప్రారంభించడం హర్షించదగ్గ విషయం. నిరుద్యోగులకు ఆదర్శంగా నిలిచిన ఆంజనేయులను అభినందిస్తున్నాను" అని అన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్వ భాలచంద్రయ్య, జి. చంద్రశేఖర్ రెడ్డి (ఇందిరమ్మ కమిటీ సభ్యుడు), దిండు రవీందర్ (వార్డు సభ్యుడు), మల్లికార్జున్ (మాజీ ఉప సర్పంచ్), జి. ఆంజనేయులు (ఇందిరమ్మ కమిటీ సభ్యుడు), వడ్డే శేఖర్ (ఇందిరమ్మ కమిటీ సభ్యుడు), ఐ. సుదర్శన్ రావ్ (అధ్యాపకులు), పి. సత్యన్న, సుద్దబాయి రాజు, డి. జయరాజు, కావలి రాజు, నాగభూషణ్, కె. కొండన్న, పి. రాములు, ఎ. రాములు, దయ్యాల శేఖర్, ఖాజా హుస్సేన్, కొత్త బాలస్వామి, బీరప్ప తదితరులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

**మహమ్మద్ ప్రవక్తను స్మరిస్తూ ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు**

వలిగొండ/ అక్షిత న్యూస్:





మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుక ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో జామ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో, ఘనంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక జామా మజీద్ నుంచి రాజీవ్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో పట్టణ ముస్లిం సోదరులు పాల్గొని, నారే తక్బీర్ అల్లాహు అక్బర్, నారే రిసాలత్ యా రసూలుల్లా, అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ధార్మిక పండితులు మహమ్మద్ మస్తాన్ అలీ యాఖూబీ , మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవాళికి శాంతి సందేశం ఇచ్చారని, ఇస్లాం అనేది శాంతి అని ఆనాడు మహమ్మద్ ప్రవక్త బోధించారని స్పష్టం చేశారు. మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా మాట్లాడుతూ, ఇస్లాం మతం కాదని శాంతి సందేశం అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని మహమ్మద్ ప్రవక్త సూత్రాలను ప్రతి పౌరులు పాటించాలని ప్రవక్త చూపిన సన్మార్గంలో నడవాలని, ప్రపంచ మానవులకి మహమ్మద్ ప్రవక్త ఆదర్శం అని అన్నారు. యువత వారి అడుగుజాడల్లో ప్రయాణించాలని కోరారు. ఈరోజుల్లో మానవీయత విలువలు కనుమరు అవుతున్నాయని వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత నేటి తరం పైనే ఉందన్నారు. మానవ విలువలను కాపాడి ప్రపంచశాంతికి తోడ్పాటు అందించే విధంగా అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ర్యాలీకి ముందు జామా మసీదులో జషన్ ఏ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రవక్త ఆదర్శ జీవిత విశేషాలపై ప్రవక్త చూపిన సన్మార్గాలపై జల్సా కార్యక్రమాన్ని మౌలానా మహమ్మద్ మస్తాన్ అలీ యాఖూబి ఆధ్వర్యంలో వివరించడం జరిగింది. కార్యక్రమాన్ని మజీద్ ఇమామ్ రహమత్ రజా ప్రారంభ సందేశం ఇచ్చారు. ఆయా కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు అబ్దుల్ సమాద్ ,ఎండి జిలాని ,ఎండి దాదా ఫక్రుద్దీన్ ,ఎండి ఖుర్షీద్, ఎండి సైదాని,ఎండి అఫ్రోజ్, ఎండి జానీ, మఖసుద్ ఖాన్, ఎండి గౌస్, యూత్ కమిటీ అధ్యక్షులు ఎండి ఫయాజ్, ఎండి ఆజం మహమూద్, అబ్బు.షరీఫ్ ,జునెద్, షఫీ, ఆరిఫ్ ,బాబా ,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం కూడా ఆశ్రమ స్కూళ్ళ, హాస్టల్ కార్మికుల సమ్మె



సత్తుపల్లి, అక్షిత న్యూస్:

సత్తుపల్లి పట్టణంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్స్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన సమ్మె సెలవుదినం ఆదివారం రోజు కూడా కొనసాగింది.నిరసనలో భాగంగా సమ్మె శిబిరం వద్ద కార్మికులు మోకాళ్లపై నిలబడి ఆందోళన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా నేత కొలికపోగు సర్వేశ్వరరావు వారికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హానీకరమైన జిఓలు రద్దు చేసి పాత పద్ధతిలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుశీల,లక్ష్మి పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఈ నెల 16న ఉమ్మడి శామీర్ పేట్ మండల జోనల్ స్థాయి క్రికెట్ సెలెక్షన్స్

మేడ్చల్, అక్షిత ప్రతినిధి :



ఈ నెల 16న తూంకుంట మున్సిపల్ బొమ్మరాసిపేట్ లోని శాంతినికేతన్ విద్యాలయ పాఠశాల లో క్రికెట్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు శామీర్ పేట్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి శామీర్ పేట్ మండలంలోని ప్రతి పాఠశాల నుండి అండర - 14 విభాగంలో 5 మంది, అండర్- 17 విభాగంలో 5 మంది విద్యార్థులకు చొప్పున అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అండర్ -14 పాల్గొనే విద్యార్థులు 1 జనవరి 2012 తర్వాత జన్మించిన వారై ఉండాలని, అండర్ - 17 విభాగంలో పాల్గొనే విద్యార్థులు 1 జనవరి 2009 తర్వాత జన్మించిన వారై ఉండాలని ఆయన తెలిపారు. ఈ క్రికెట్ సెలక్షన్స్ లో పాల్గొనే విద్యార్థులు ఎలిజిబిలిటీ సర్టిఫికెట్ తో పాటు తెల్లటి క్రీడా దుస్తులు, షూస్, క్రికెట్ కిట్లను తెచ్చుకోవాలని మంగళవారం ఉదయం 9 గంటలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఉచిత వైద్య సేవలు అభినందనీయం...

**ఆమేదా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**వైద్య శిబిరమును ప్రారంభించిన ఎస్ హెచ్ ఓ వినాయక్ రెడ్డి**

పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.






సామాజిక సేవా కార్యక్రమాల్లో మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయమని పటాన్‌చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక్ రెడ్డి అన్నారు.ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్ లో మంజీర విజ్ఞాన కేంద్రం,సిఐటియు ఆధ్వర్యంలో ఆమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో అమెరికన్ లేజర్ "ఐ" హాస్పిటల్స్ డాక్టర్ల బృందం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను పటాన్‌చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ వినాయక్ రెడ్డి.సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అనంతరం జరిగిన సమావేశంలో సిఐ వినాయక్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న నేటి పరిస్థితుల్లో వైద్యం అతి ఖరీదైన ఈ రోజుల్లో పేద,మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుతో వారికి కొంత స్వాంతన చేకూర్చినట్ల వుతుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయమన్నారు.ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడానికి ముందుకు వచ్చిన ఆమేదా హాస్పిటల్స్ మరియు అమెరికన్ లేజర్ కంటి హాస్పిటల్ డాక్టర్ల బృందమునకు అభినందనలు తెలియజేశారు.వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో ప్రతిదీ లాభాలతో చూడకుండా ప్రజలకు సేవా దృక్పథంతో వైద్యం అందించడం అభినందనీయమన్నారు.ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను ప్రజలందరు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆమేదా హాస్పిటల్స్ డాక్టర్ రాజేంద్ర,సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య,మంజీర విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు అర్జున్,భాసిత్ లు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతుగా ముందుంటామన్నారు.గతంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడంతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా మహిళలకు టైలరింగ్ ,కంప్యూటర్,స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో ఏంవికే, సిఐటియు ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, మూర్తి ,సురేష్,వెంకటేశ్,గిరి, నర్సింగరావు,డాక్టర్ బృందం, హాస్పిటల్స్ సిబ్బంది రాజేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కవులు స్ఫూర్తివంతమైన కవిత్వం రాయాలి

**ఆర్.లోక్ నాథ్ రెడ్డి**

వనపర్తి అక్షిత ప్రతినిధి :



కవులు తమ కవిత్వాన్ని సమాజానికి స్ఫూర్తినిచ్చేలా రచించాలని జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు ఆర్.లోక్ నాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో డా. కంటే నిరంజనయ్య రచించిన "కాల గమనం" పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కవులు సమాజాన్ని నిశితంగా పరిశీలిస్తూ తమ రచనల ద్వారా వ్యక్తం చేస్తారని, కాబట్టి సమాజాన్ని చైతన్య పరిచే రచనలు రావాలని ఆయన ఆకాంక్షించారు.

సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ, ఒకనాటి కవులు కల్పిత సాహిత్యంతో పాటు యాదార్థ అంశాలను పాఠకుల మనసుకు హత్తుకునేలా కవిత్వంలో వ్యక్తం చేసేవారని, అలాంటి కవిత్వం మళ్లీ రావాలని అన్నారు.కవి డా. నిరంజనయ్య మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాల తన జీవితంలో ఎదురైన అనుభవాలు, సన్నివేశాలను కవితల రూపంలో వ్యక్తం చేయడం జరిగిందని చెప్పారు. తన రచనలకు ఎంతో మంది స్ఫూర్తిగా నిలిచారని గుర్తుచేసుకున్నారు.తరువాత కవి నిరంజనయ్యను పలువురు అభిమానులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జనజ్వాల, హైకోర్టు అడ్వకేట్ పాండు, ఎంఈఓ మద్దిలేటి నరసింహ, జైభీం సంస్థ అధ్యక్షులు-కార్యదర్శులు బండారు శ్రీనివాస్, రాంబాబు, జగదీశ్వర్, ఉపాధ్యాయ సేవా సంఘాల నాయకులు బౌద్ధారెడ్డి, మహిపాల్ రెడ్డి, వరప్రసాద రావు, గద్వాల కృష్ణ, వెంకటయ్య, సూరచంద్ర శేఖర్, భోజరాజు, గంధం నాగరాజు, రాజారాం ప్రకాష్, ఎద్దుల యాదగిరి, సత్యనారాయణ, కృష్ణయ్య, సుధాకరాచారి, గిరిరాజాచారి, కిరణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, సింగోటం పెద్ద రంగన్న, చెన్నమ్మ, బైరోజు చంద్రశేఖర్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లివిరిసిన మానవత్వం



ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన నీలం శ్రీశైలం ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. వారి పెద్ద కుమారుడు నీలం శ్రీకాంత్ ( చిట్టి ) పదవ తరగతి మిత్రులు ( 2015 -16 బ్యాచ్ ) నీలం శ్రీకాంత్ ని ఆదివారం నాడు పరామర్శించి ఓదార్చి వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. అనంతరం వారి కుటుంబానికి 15000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## కరాటే విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ లను పంపిణీ చేసిన కొమ్మూరి

చేర్యాల అక్షిత ప్రతినిధి:



చేర్యాల పట్టణంలోని రేణుక గార్డెన్లో జపాన్ కరాటే చోటే ఫెడరేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ టోర్నీ కార్యక్రమాన్ని ఆదివారం సెన్సేయ్ ఎంఎస్ పాష, సిహెచ్. మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరైనారు. బ్లాక్ బెల్ట్ టెస్ట్ టోర్నీ, ఎల్లో బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ వరకు దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టులు మరియు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం,జిల్లా వైస్ ప్రెసిడెంట్ మెరుగు శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, నాయకులు జీవన్ రెడ్డి, జక్కి రెడ్డి సుదర్శన్ రెడ్డి, ఆడెపు చంద్రయ్య, జక్కులా తిరుపతి, యూత్ కాంగ్రెస్ రాకేష్ కృష్ణ, అందె నాని బాబు, బూమని బాలరాజ్, ఆరుట్ల వినీత్, కొలుపుల యాదగిరి, భాను ఆకుల రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడితో పాటు బడికి కూడా కృషి చేస్తా రాళ్ల బండి రమణాచారి



నంగునూర్,అక్షిత ప్రతినిధి:

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తా అని దాత రాళ్ల బండి వెంకటరమణచారి ముందుకు వచ్చి మండలంలోని నర్మెట గ్రామంలో ఆదివారం రోజు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో పాఠశాల ప్రధానా ద్వారం వద్ద 4 లక్షల 50 వేల రూపాయలతో నిర్మిస్తున్న గేటు పనులను దాత రాళ్ల బండి వెంకటరమణాచారి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ తగిరెడ్డి దేశి రెడ్డి మాట్లాడుతూ నర్మెట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు దాత రాళ్ల బండి వెంకటరమణ చారి చేస్తున్న కృషి , ఆర్థిక సహకారం అభినందనీయం అని, పాఠశాలలో భోజన శాలకు 8లక్షల 50 వేల రూపాయలు, కాంపౌండ్ వాల్ కి 60 వేలు, గేటుకు 4 లక్షల 50 వేల రూపాయలు నిధులు దాత వెంకట రమణ చారి ఇవ్వటం పాఠశాల విద్యార్థుల పట్ల ప్రేమ కు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల నారాయణ, టీచర్ ఎండి రఫీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జలధారంతా వేడి నీళ్లే !

## వేడి నీళ్లతోనే సాగు



ఊరంతా ఉబికి వచ్చే "పాతాళ గంగ"

అందరి దృష్టిని ఆకర్షించిన పగిడేరు ..

భూగర్భ శక్తి రహస్యాల వైపు చూపే సహజ అద్భుతం

**భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత ప్రతినిధి :**

అదొక పల్లెటూరు. జలధారంతా వేడి నీళ్లే. తవ్విన కొద్దీ వేడి నీళ్ళే... ఊరంతా వేడినీళ్లే. ఎక్కడైనా బోరు వేస్తే సహజంగా ఉప్పు నీరు...లేదా మంచి నీరు వస్తుంది. ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ఎంత లోతు తవ్వినా... తవ్విన కొద్దీ... వేడి నీళ్ళ వస్తాయి. మోటార్ లేదు, కరెంటు లేదు అయినా నీరు జలపాతంలా పొంగిపోతోంది. అదీ చల్లని నీరు కాదు,పొగలు కక్కేంత వేడిగా! అదే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామం.ఇదే విశిష్టతతో దేశం దృష్టిని ఆకర్షిస్తోంది. వివరాల్లోకి వెళితే...భూమి పొరల గుండెలి లోతుల్లోనుంచి ఉబికి వస్తుంది. దాదాపు నలభై ఏళ్ల క్రితం సింగరేణి సంస్థ బొగ్గు అన్వేషణ కోసం వేసిన బోరు బావుల నుంచే ఈ అద్భుతం వెలుగులోకి వచ్చింది. వెయ్యి మీటర్ల లోతు నుంచి ఉబికి వస్తున్న నీటి ఉష్ణోగ్రత 180-200 డిగ్రీల వరకు చేరుకుంటుంది. పైకి వచ్చే సరికి కూడా 81 డిగ్రీల వేడి వదల ని ఈ జలధారలు నేటికీ నిరంతరంగా పొంగిపోతూనే ఉన్నాయి.

### వేడి నీళ్లతోనే సాగు..

రైతులు సాగుకు వేడి నీళ్లే పారుగంత. తొలుత ఈ నీటిని వాడేందుకు గ్రామస్థులు భయపడ్డారు. కానీ కాలక్రమేణా ఆ వేడి నీటిలో ఎటువంటి హానికర ప్రభావం లేదని గ్రహించిన తర్వాత, దానినే సాగుకు వాడటం మొదలుపెట్టారు. రైతులు ఒకరోజు వేడి నీటిని కుంటల్లో నిల్వ చేసి, మరుసటి రోజు చల్లారిన







తర్వాత పొలాల్లో వాడుతున్నారు. ఇలా ప్రస్తుతం సుమారు 200 ఎకరాల భూమి ఈ వేడి నీటితోనే పచ్చగా సాగువుతుంది.

### శాస్త్రవేత్తల అంచనాలు

బొగ్గు గనులు విస్తరించి ఉండటం, గోదావరి పరివాహక ప్రాంతం కావడం వల్ల భూగర్భంలో రసాయనిక మార్పులు చోటు చేసుకుని నీరు ఈ స్థాయిలో వేడిగా వస్తోందని నిపుణులు చెబుతున్నారు. దేశంలో వేడి నీటి వనరులు ఎన్నో ఉన్నా, పగిడేరు ప్రత్యేకత ఏమిటంటే ! ఇక్కడి నీరు నిరంత రాయంగా, దశాబ్దాలుగా ఒకే ఉత్సాహంతో పొంగి పోతుండటమే.

### విద్యుత్తు ఉత్పత్తికి దారి

ఈ భూగర్భ వేడి ఆవిరిని వినియోగించి విద్యుదుత్పత్తి చేయాలనే ఆలోచనతో సింగరేణి సంస్థ ఇప్పటికే ప్రయోగాత్మకంగా 20 కిలోవాట్ల ప్లాంట్‌ను ఏర్పాటు చేసి విజయవంతమైంది. దీనిని బట్టి రానున్న రోజుల్లో 200 మెగావాట్ల స్థాయి జియోథర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కేంద్రం కూడా దీనికి ఆమోదం తెలిపింది.

### పగిడేరు-దేశానికి గర్వకారణం

మోటార్ల అవసరం లేకుండానే ఉబికి వచ్చే వేడి నీరు, రైతుల సాగుకు బాసటగా నిలవడమే కాక, విద్యుత్తు ఉత్పత్తికి మార్గం చూపుతోంది. ఇలాంటి విశిష్ట వనరుతో పగిడేరు గ్రామం, భారతదేశ భూగర్భ శక్తి పటంలో ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది.

## టెన్షన్ వద్దు.. న్యాయం చేస్తాం...

**శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు తీర్చేందుకు చర్యలు తీసుకుంటాం

త్వరలో సంక్షేమ సంఘం భవన విస్తరణ

రామచంద్రపురంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం నిర్మించబోతున్నాం



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని టెన్షన్ వద్దు న్యాయం చేస్తామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ఆదివారం రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం రామచంద్రపురం యూనిట్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన పెన్షనర్ల సంక్షేమ సంఘం భవనం ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదని సభ్యులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు.ఈ నేపథ్యంలో ఇదే భవనంలో గల రామచంద్రాపురం ప్రెస్ క్లబ్ సభ్యులతో చర్చించి మరో అంతస్తు నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ మొత్తాన్ని పెన్షనర్ల సంక్షేమ సంఘానికి కేటాయించడంతోపాటు.. నూతనంగా 30 లక్షల రూపాయలతో నిర్మించబోయే పై అంతస్తులో ప్రెస్ క్లబ్ కు కార్యాలయం నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఇందుకు సంబంధించి అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఎంతో అనుభవం గల ప్రభుత్వ పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తమ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ అనునిత్యం అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే ను పెన్షనర్ల ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించింది.ఈ సమావేశంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్,పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, సీనియర్ జర్నలిస్టులు సయ్యద్ సులేమాన్,దుర్గ వల్లభ్,వాసు, శ్రీనివాస్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 2,737 కేసుల పరిష్కారం

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**



జిల్లా పరిధిలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్లో మొత్తం 2,737 కేసులు పరిష్కరించబడ్డాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు వివరాలు వెల్లడిస్తూ పోలీస్‌స్టేషన్లలో నమోదై కోర్టు విచారణలో ఉన్న కేసులు 171 డ్రంక్ అండ్ డ్రైవ్, %వీఎ% యాక్ట్ ఉల్లంఘన కేసులు 514 పెట్టి కేసులు 2,007 సైబర్ క్రైమ్ 45 కేసులలో 15,10,698 రూపాయలు బాధితుల అకౌంట్లకు రిఫండ్ అని చెప్పారు. కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులు గత 15 రోజులుగా కక్షిదారులను స్వయంగా సంప్రదించి, రాజీ పడదగిన కేసులను పరిష్కరించేందుకు ప్రయత్నించారని ఆయన తెలిపారు. నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా కేసులను రాజీ మార్గంలో పరిష్కరించడం ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందించగలిగామని పేర్కొన్నారు. కేసుల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని, కోర్టు కానిస్టేబుళ్లను ఎస్పీ గారు అభినందించారు. ప్రతిరోజు మానిటరింగ్ చేసిన ఎస్సైలకు త్వరలో రివార్డులు అందజేస్తామని తెలిపారు.

## కళాభారతిలో రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలోని కళాభారతి ఫంక్షన్ హాల్ లో ఆదివారం సత్తుపల్లి డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది.ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.నేత కళ్యాణం నాగేశ్వరరావు ప్రసంగించారు.అనంతరం సీనియర్ విశ్రాంత ఉద్యోగులను శాలువాలు కప్పి సత్కరించారు

## అవోపా జిల్లా అధ్యక్షుడిగా ఇమ్మడి రమేష్...

**కోదాడ అక్షిత ప్రతినిధి:**



ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అవోపా సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ఇమ్మడి రమేష్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన అవోపా కోదాడ 21వ వార్షికోత్సవ వేడుకలలో రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ రమేష్ ను జిల్లా అధ్యక్షునిగా ప్రకటించారు. గత సంవత్సరాలుగా కోదాడ అవోపాను సమర్థవంతంగా నిర్వహిస్తున్న రమేష్ ను అధ్యక్షునిగా నియమించినట్లు ఆయన తెలిపారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ, వృద్ధ వైశ్యులకు పెన్షన్లు తోపాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రమేష్ జిల్లాలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా కోదాడ పట్టణ అవోపా అధ్యక్షునిగా కందిబండ వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. అధ్యక్షులు ఇరువురిని పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, మిత్రమండలి అభినందించారు.

## మేడ్చల్ లో ముస్లిం సోదరుల మిలాద్ ఉన నబీ ర్యాలీ



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :**

మిలాద్ ఉన నబీ సందర్భంగా మేడ్చల్ పట్టణంలో ఆదివారం ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు. మేడ్చల్ మసీదు వద్ద ప్రారంభమైన ర్యాలీ మేడ్చల్ పట్టణంలోని ప్రధాన రోడ్లు, వీధులు మీదుగా కొనసాగించి, వీకర్ సెక్షన్ కాలనీ వద్ద ముగిసింది. ర్యాలీ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేడ్చల్ పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నాయకులు సయ్యద్ ఇనాయత్ అలీ, ఎండీ రఫిక్, ఆరీఫ్, మునీర్ మౌలిసాబ్, సయ్యద్ లాయక్ అలీ, మహబూబ్ అలీ, అబేద్ తదితరులు పాల్గొన్నారు.

## వేంసూరులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం వేంసూరు మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో సభ జరిగింది.అమరజీవి సీతారాంఏచూరి చిత్రపటానికి సీనియర్ నేత అర్వపల్లి గోపాలరావు పుష్పాలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు మాట్లాడుతూ దొరల,దేశ్ ముఖ్ ల గడీల నుండి తెలంగాణ ప్రాంతం భారత దేశంలో విలీనం కావడానికి వందలమంది తెలంగాణ ప్రజలు వీరమరణ%శీ% చెందారన్నారు..

### ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు

## టీజీఈ హైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయండి

**టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు టీజీఈ హైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయాలని టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.నిన్న పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ సముదాయం నందు ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీకి టెండర్ దక్కినందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో ప్రభుత్వ ఉద్యోగులకు అతి తక్కువ ధరలో గృహ సదుపాయం కల్పించాలని సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని కావున ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు హోంగార్డులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాదులో ఉన్న ఐ రైజ్ బిల్డింగ్స్ కు సరి సమానంగా ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా రూపొందించి సంవత్సరంలోపే పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ఈ రాజీవ్ స్వగృహ సముదాయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు పెన్షనర్స్ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ పంచాయతీరాజ్ రెవిన్యూ శాఖలతో పాటు పోలీస్ శాఖ వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని దానితోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులైన ఎల్ఐసి బ్యాంకింగ్ సింగరేణి హెవీ వాటర్ ప్లాంట్ కెటిపిఎస్ జెన్కో ఎఫ్సిఐ కి చెందిన అన్ని రంగాల ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లాలో ఉద్యోగ కమ్యూనిటీ అంతా ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించి ఆదర్శవంతంగా ఉండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్బిఐ రిలేషన్ షిప్ మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంకు లోన్ ఎలిజిబిలిటీ ఉన్నా వారందరికీ లోన్ ఇస్తామని హౌసింగ్ లోన్ కు సంబంధించి సందేహాలు కి వివరణ ఇచ్చారు. 26 మంది ఎన్రోల్ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ టీజీ ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ విజయ్ కుమార్ శేష్ ప్రసాద్ రాంబాబు పుష్ప రాజ్ మాధవరావు వేల్పుల శ్రీను వెంకటేశ్వర్లు టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జైపాల్ విజయకుమార్ ఎర్ర రమేష్ తాళ్లూరి శ్రీకాంత్ పెద్దినేని రాధాకృష్ణ పిఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పల్లెల అభివృద్ధి

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండలంలోని కాశగుడిసెల గ్రామంలో ఆదివారం జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పది లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు పల్లెలు అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి , బ్లాక్ అధ్యక్షులు మంజె మల్లేశం , స్థానిక తాజా మాజీ సర్పంచ్ షేక్ సమీర్ , గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షరీఫ్ , ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి , చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ , ఆకునూరు గ్రామ మాజీ ఎంపిటిసి తాటికొండ వేణు , ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, రాంపురం గ్రామ మాజీ సర్పంచ్ రంగు శంకర్ , సీనియర్ నాయకులు ఆడేపు చంద్రయ్య , యూత్ కాంగ్రెస్ బందిగ రాకేష్ , అందె నాని బాబు, భూమని బాలరాజ్, జమ్ముల వెంకటరెడ్డి, టి సదానందం, పెద్ద పెద్దమ్మతని పోషయ్య, షేక్ హుస్సేన్, కమాల్, బాబా,ఫకీర్ అహ్మద్, ఎక్రమద్దీన్, అలీబ్, గౌస్, కాసీం దావుద్, హుస్సేన్, హజ్రత్, మహబూబ్ మధార్, అజీజ్, అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :**

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదీత్య భవన్లో జిల్లా అధికారులతో సోమవారంసమీక్షతో పాటు, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులతో ముఖాముఖి నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని కోరారు. వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా ఉంటుందని,ఆ రోజు ఫిర్యాదులు సమర్పించవచ్చని ఆమె పేర్కొన్నారు.

# కల్లు గీత వృత్తిలో ఉపాధి ఆధునీకరణకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**బెల్లంకొండ వెంకటేశ్వర్లు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రామన్నపేట మండల 3 వ మహాసభకు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడుతూ, రాష్ట్రంలో కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 5 లక్షల కుటుంబాల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు 5 వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తరతరాల నుండి కల్లుగీత వృత్తి చేస్తూ ప్రభుత్వానికి వేలాది కోట్ల పన్నులు చెల్లించారు కానీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. అతి ప్రమాదకరమైన కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ ఎలాంటి రాజకీయ ఒత్తిడిలేకుండా ప్రమాదాలు నివారించుటకై సేఫ్టీ కిట్లు అందించాలని. స్వయం ఉపాధి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారుప్రభుత్వ లిక్కర్ పాలసీ వలన రోజు రోజుకి వృత్తి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం లిక్కర్, బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారిస్తూ గీత కార్మికుల వృత్తిని, ఉపాధిని దెబ్బతీస్తుందని అన్నారు. ప్రతీ సొసైటీకి 5 ఎకరాల భూమి, కల్లుకు మార్కెట్ సౌకర్యం యాదాద్రి భువనగిరి జిల్లా నందనం నీరా తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమను త్వరగా ప్రారంభించి యువతి, యువకులకు, కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాలని కల్లుగీత వృత్తిచేస్తున్నప్రతి ఒక్కరికి మోటార్ బైక్ లు ఇవ్వాలని, కల్లుగీత వృత్తిదారులకు గీతన్న బంధు పేరుతో 10 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ఐదు వేలకు, పెంచాలని మెడికల్ బోర్డు నిబంధన తొలగించాలని, అర్హులైన వారందరికీ సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాని బోల్ల గాని జయరాములు మాట్లాడుతూ సొసైటీ కి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ,బెల్టు షాపులను నిరోధించాలని, సొసైటీలో కమిటీ భవనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియాను తక్షణమే విడుదల చేయాలని , కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, కుటీర పరిశ్రమకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈమహాసభలో రాష్ట్ర నాయకులు రాగిరి కృష్ణయ్య గాజుల ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు బావుండ్లపల్లి బాలరాజు జిల్లా నాయకులుఎర్ర రవీందర్ కు నురు మల్లేశం ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయి మండల నాయకులు మునుకుంట్ల లెనిన్ తాళ్లపల్లిజితేందర్ తూర్పునూరు శ్రీనివాస్ బైరు రామకృష్ణ ఆకిటి శ్రీను పబ్బతి జాంగిర్ గంగదేవి అంజయ్య పబ్బతి అంజనేయులు కొమ్మగోని అశోక్ గౌడ్ పలసం కనకయ్య ఎర్ర కాటమయ్య తాటిపాముల నవీన్ అంతటి దశరథ లగ్గొని యాదయ్య ఎర్ర వెంకటేశం బైరు శంకరయ్య పందుల శ్రీను తాటిపాముల లింగయ్య గంగాదేవి జమ్మయ్య గంగాదేవి అంజయ్య గంగాపురం కాటమయ్య బొడిగె ఆంజనేయులు గుండాల యాదయ్య తాళ్లపల్లి దుర్గయ్య కంభంపాటి శ్రీకాంత్ కప్పల రాజయ్య కొన్ని అశోకు పలసం కిష్టయ్య కొన్ని అంజయ్య గడ్డమీది సత్తయ్యనాతి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పీఏనంటూ యూరియా లారీ పక్కదారి

**వెలుగులోకి గన్ మెన్ ఘన కార్యం**

**విచారణకు ఆదేశించిన**

**జిల్లా ఎస్పీ**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఎమ్మెల్యే గన్ మెన్ ఓవరాక్షన్ వెలుగులోకి వచ్చింది. ఎమ్మెల్యే పీఏనంటూ ఓ జిల్లా అధికారికి ఫోన్ చేసి యూరియాను పక్కదారి పట్టించిన ఘటన చోటు చేసుకుంది. ఈ విషయం ఆయా మీడియా, సోషల్ మీడియాల్లో హల్ చల్ తో సంచలనమైంది. వివరాల్లోకి వెళ్తే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్ మెన్ గా పనిచేస్తున్న నాగునాయక్ వ్యవసాయాధికారికి ఫోన్ చేసి ఎమ్మెల్యే పీఏని మాట్లాడుతున్నానని ఎమ్మెల్యే బిజీగా ఉన్నారని, లారీ లోడ్ యూరియాను పలాన చోటుకు పంపించాలని ఆదేశించినట్లు సమాచారం. దీంతో సదరు అధికారి ఆదేశాలను పాటించగా ఇటీవల రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని వ్యవసాయాధికారికి ఫోన్ చేసి యూరియాపై ఆరా తీయగా అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. దీంతో ఆ గన్ మెన్ బాగోతంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా అతన్ని జిల్లా కేంద్రానికి అటాచ్ చేసి విచారణకు ఆదేశించినట్లు సమాచారం.

# యూరియా కోసం క్యూల్లో రైతుల వేదన




**యూరియా అమ్మకాల్లో**

**అడ్డగోలు ధరలు రైతుల అగ్రహం**

**రూ.270 కి దొరకాల్సింది రూ.320కి కొన్నాం రైతుల ఆవేదన**

**సంక్షోభంలో రైతులు పంటల భవిష్యత్తు ప్రశ్నార్థకం**

**వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం లాభాలే లక్ష్యం**

**రైతు సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**నాగారం అక్షిత న్యూస్ :**

యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే సందట్లో సడేమియాల యూరియా విక్రయదారులు రైతుల అవరాలను ఆసరాగా చేసుకొని అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. నాగారం మండల కేంద్రంలో పీఏసీఎస్ కేంద్రం లేకపోవడంతో ప్రభుత్వం ఆగ్రోస్ రైతు సేవా కేంద్రానికి యూరియాను సరఫరా చేస్తుంది. ఇలా ప్రవేట్ ఫెర్టిలైజర్ షాప్ యజమానులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు రూ.266.50కే యూరియాను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే రవాణా చార్జీలు భరించి యూరియా సరఫరా చేస్తుంది. కానీ సదరు విక్రయదారులు రవాణా చార్జీ, హమాలీ చార్జీలంటూ యూరియాను రూ.300 నుంచి రూ.310లకు రైతులకు విక్రయిస్తున్నారు. పంటలు ఎండిపోతాయని భయంతో రైతులు బలవంతంగా అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ఈ దందా వెనుక ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణలో లోపమేనని స్పష్టమవుతుంది. ఎరువుల షాపులను తనిఖీ చేయాల్సిన బాధ్యత మొదట మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) దే, వారే సరైన ధరలకు విక్రయం జరుగుతుందో లేదో అని పర్యవేక్షించాలి. జిల్లా వ్యవసాయ అధికారి (డిఏఓ) చిన్న స్థాయిలో మొత్తం వ్యవస్థను రెవిన్యూ అధికారులు, మార్కెటింగ్ విభాగం కూడా తనిఖీ చేయాలి. అంతిమంగా జిల్లా కలెక్టర్ కూడా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అక్రమాలను అరికట్టాలని విశ్లేషకుల అభిప్రాయం. కానీ వాస్తవం ఏమిటంటే రైతులు చెబుతున్నట్లు మా వద్ద ఎవరూ తనకికి రారని, షాపు యజమానులు ఇష్టానుసారం రేట్లు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. అయినా రైతులు యూరియా దొరికితే చాలు అన్నట్లుగా అధిక ధరైన సరే కొనుగోలు చేస్తున్నారు. రైతుల చెమటతో పండే పంటను కాపాడేందుకు యూరియా ఎరువు ప్రధానమైంది, కానీ ఈ దశలో అధిక ధరలకు అమ్మడం కొనసాగితే పంట దిగుబడులు తగ్గి, రైతు కష్టాలు పెరగడం ఖాయమని పలువురు మేధావులు తెలుపుతున్నారు. రైతుల ఆర్థిక స్థితి మరింత దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నా వారిపై అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వం అందిస్తున్న ధరలకు యూరియాను అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

**మా దృష్టికి రాలేదు**

ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్‌ను వివరణ కోరగా యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు మా దృష్టికి రాలేదని తెలిపారు. యూరియా లోడ్ వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది అక్కడే ఉంటూ రైతులకు యూరియా సరఫరాచేస్తున్నామని తెలిపారు.

# ఖమ్మం మున్నేరు బ్రిడ్జి పై ట్రాఫిక్ నరకయాతన

**ఖమ్మంలో అడుగు పెట్టాలన్న**

**బయటకు వెళ్లాలన్న బ్రిడ్జిపై తీవ్ర ట్రాఫిక్**

**కేబుల్ బ్రిడ్జి పూర్తి కావాలంటే**

**మరో సంవత్సరం పట్టే అవకాశం**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరాల్లోకి హైదరాబాద్ వరంగల్ నల్గొండ సూర్యాపేట కోదాడ మహబూబాబాద్ జిల్లాల నుంచి నిత్యం ఆర్టీసీ బస్సులు లారీలు ప్రైవేట్ వాహనాలు కార్లు ఖమ్మం నగరంలో అడుగు పెట్టాలంటే మున్నేరు బ్రిడ్జి కరుణగిరి నుంచి రాపర్తి నగర్ కు రెండు వరుసలా బ్రిడ్జి మాత్రమే అందుబాటులో ఉంది. దింతో ఖమ్మం నగరం నుంచి బయటకు వెళ్లాలన్న ఖమ్మం నగరంలోకి ప్రవేశించాలన్న బ్రిడ్జిపై తీవ్రంగా ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. ఒక్కోసారి అర్థగంట పైగా సమయం పడుతుంది. కేబుల్ బ్రిడ్జి పూర్తికాలంటే మరో సంవత్సరం పైగా పట్టే అవకాశం ఉంది. దీంతో వాహనదారులు ఆర్టీసీ బస్సు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మున్నేరు పై కాలువ ఒడ్డు కరుణగిరి వైపు మరో రెండు మూడు వరసల బ్రిడ్జి నిర్మిస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న పట్టించుకోవడంలేదని వాహనదారులు ప్రయాణికులు జిల్లా వాసులు ఆరోపిస్తున్నారు. ఖమ్మం నగరం కాలవొడ్డు నుండి బైపాస్ లో ప్రయాణించాలన్న ఇరుకుగా మారింది. ఖమ్మం జిల్లా మంత్రులు బైపాస్ రోడ్డు మున్నేరు పై మరో రెండు మూడు వరసల బ్రిడ్జి ఎఫ్సీఐ రోడ్డు వెడల్పు పై దృష్టి పెట్టాలని ఖమ్మం జిల్లా వాసులు కోరుతున్నారు.

# రైతులు సంఘటితంతోనే మనుగడ

**రైతులతోనే నిజాయితీ రాజకీయాలు**

**25 మంది రైతులకు ఆత్మీయ సత్కారం**






**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతును బ్రతికించాలి.. రైతును కాపాడాలి.. రైతుకు అండగా ఉండాలనే నినాదంతో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న వినూత్న కార్యక్రమాలలో భాగంగా సెప్టెంబర్ 14 అదివారం అన్నదాతకు ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అధ్యక్షత వహించగా సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, మాజీ అగ్రికల్చర్ ఆఫీసర్ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిబిఐ మాజీ జేడి లక్ష్మినారాయణ మాట్లాడుతూ రైతులు సంఘటితం అవ్వాలి. రాజకీయాలు గ్రామాల్లోకి వెళ్లాయి. ఒకప్పుడు గ్రామాల్లో పంటలు, వ్యవసాయం గురించి మాట్లాడేవారు. కాని ఇప్పుడు నలుగురు కలిస్తే రాజకీయం గురించి మాట్లాడుతున్నారు. గ్రామాల్లో పంట పండించిన వారు వారే ఒక కంపెనీ పెట్టి డైరెక్ట్ అమ్మాలి. మీరంతా రాజకీయాలు మార్చాలి. నిజాయితీ రాజకీయాలకు రైతులే పునాది వేయాలి. ప్రభుత్వం రైతు విలువ పెంచాలి. స్వతంత్ర్యం దినోత్సవం రైతులచే జెండా ఎగరవేయాలి. టోల్ గేట్ దగ్గర రైతులకు ఉచితం అని పెట్టాలి. ప్రపంచంలో ఎన్ని టెక్నాలజీలు వచ్చినా రైతు లేనిదే మనం తినలేం. డ్వాక్రా గ్రూపులతో రసాయనాలు, కషాయాలు చేపించాలి. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ రైతు గురించి అందరూ గొప్పలే వారు కాని, వారి ఉన్నతి కోసం పాటుపడేవారు కరువయ్యారని అన్నారు. కుంటలు, చెరువులు కబ్జా కాకుండా ప్రతి ఒక్కరూ కాపాడాలన్నారు. మనం తినే ఆహారం కల్తీకాకుండా ఉండాలంటే రైతులకు, ప్రోత్సాహం అందించాలన్నారు. ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ రైతు లేకపోతే సమాజం లేదు. మీరు కష్టపడితే మేము తింటున్నాం. భూమాతకు సేవ చేస్తున్న మీ అందరికి ఎప్పటికి రుణపడి ఉంటాం. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలలో 25మంది రైతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. స్రవంతి, పబ్బ శరణ్య, కొమటి రమేశ్ బాబు, కొన్నె దేవేందర్, బత్తిని రాజేశ్, గీతానంద్, రాగి స్వప్న, గంగాధర్, నాగేంద్ర, వంశీకృష్ణ, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్‌కి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

**బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల**

**రామకృష్ణ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి**



**అక్షిత న్యూస్ మునగాల**

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ యువనేత నవీన్ యాదవ్ కి ఇవ్వాలిబీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ జూబ్లీహిల్స్ జరగబోయే ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున యువ నేత వల్లాల నవీన్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ కు చెందిన నవీన్ యాదవ్ గత 20 సంవత్సరాలుగా నవనిర్మాన్ అనే స్వచ్ఛంద సంస్థ పేరుతో ఎంతోమంది పేదలకు సహాయం చేశారని అలాగే పేద విద్యార్థులకు కోచింగ్ ఇప్పించి ఎంతోమంది గవర్నమెంట్ ఉద్యోగాలకు ఎంపికయ్యాలా చేశారని అన్నారు నవీన్ యాదవ్ లాంటి నాయకుడు ఎమ్మెల్యే అయితే ఎంతోమంది పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు గత ఎన్నికలలో కూడా స్వల్ప మెజార్టీతో ఎమ్మెల్యే చేజారిందని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం బీసీల తరఫున నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ టికెట్టు ఇవ్వాలని అన్నారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ లాంటి నిజాయి తీపరుడు ఎమ్మెల్యే అయితే ఎంతోమంది పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4625 కేసులు పరిస్కారం

**ఖమ్మం పోలీస్ కమిషనర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని వీటి ద్వారా 4625 కేసులు పరిష్కారమయ్యాయని సైబర్ క్రైమ్ కేసుల్లో 52 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 4625 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -712 ఈ పెట్టి కేసులు -775 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు - 2972 మైనర్ డ్రైవర్ కేసులు-8 సైబర్ కేసులు -158 పరిష్కరించడం ద్వారా 52,11,246 రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు.అదే విధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు కక్షిదారులు న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ నాయకులు వేణు**



**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

వికలాంగులకు 4000 పెన్షన్ 6000 పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీతా కార్మికులు నేతా కార్మికులు చేయూత పెన్షన్ దారులకు 2000 పెన్షన్ 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి 15000 నూతనంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నార్కెట్ పల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చెర్కుపల్లి వేణు పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల వృద్ధులు వితంతువులు వికలాంగులు చేయూత పింఛన్దారులందరు, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# వెడ్డింగ్ గమ్యస్థానంగా తెలంగాణ

**సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ లో మంత్రి**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పెళ్లి వేడుకలు జరిపించేందుకు ప్రపంచంలో ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణను చూపించడం ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని అక్షయ కన్వెన్షన్ లో పర్యాటక శాఖ సహకారంతో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నాల్గవ సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ లో మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో పెళ్లిళ్ల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని, అందులో తెలంగాణ రాష్ట్రం కీలకపాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని వెడ్డింగ్ డెస్టినేషన్‌గా చూస్తోందని, అలాంటి సమయంలో తెలంగాణను ప్రపంచ పటంలో వివాహ వేడుకల హబ్ నిలపాలన్నదే మా సంకల్పమని పేర్కొన్నారు.వివిధ థీమ్స్, బడ్జెట్లకు అనుగుణంగా పెళ్లిళ్లను జరిపేందుకు అద్భుత మైన వేదికగా తెలంగాణ రాష్ట్రం ఉందని అన్నారు. పురాతన కోటలు, రాజమహాళ్లు, దట్టమైన అడవులు, నదులు సరస్సులు, కొండలు, ఆధునిక విలాసవంతమైన హొటళ్లు ు తెలంగాణలోని



ఈ సంపద ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్‌గా మార్చగల ఎన్నో అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని, వెడ్డింగ్ ప్లానర్లు తెలంగాణను కేవలం ఒక రాష్ట్రంగా కాకుండా, ఒక జీవించే సంస్కృతిగా కొత్త దృష్టితో చూసి, దీనిని భారతదేశంలోనే కాక, అంతర్జాతీయంగా పరిచయం చేయాలి అని ఆయన పిలుపు నిచ్చారు. పెళ్లి అనేది కేవలం రెండు మనసుల కలయిక మాత్రమే కాకుండా, రెండు కుటుంబాలు, రెండు సంస్కృతుల మిళితమని, అపూర్వమైన తెలంగాణలో ఉన్న పర్యాటక ప్రదేశాల్లో పెళ్లి వేడుకలు పూర్తి చేసుకోవాలని, మధుర స్మృతులను పదిల పరచుకోవాలని కాబోయే వధూవరులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాల గురించి వివరాలను ప్రచారంలోకి తీసుకువచ్చి వివాహ వేడుకలను ఎందుకు తెలంగాణలో చేసుకోవాలో తెలిపేలా ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు

రాష్ట్రంలోని అద్భుతమైన వెడ్డింగ్ డెస్టినేషన్‌లను పరిశ్రమకు ప్రత్యక్షంగా పరిచయం చేసేందుకు ప్రత్యేక పర్యటనలు ఏర్పాటు చేస్తామని, లైసెన్సులు, అనుమతులు, లాజిస్టిక్స్ , వివాహాల నిర్వహణకు అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేస్తామని, ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యంతో ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కొత్త విధానాలు సిద్ధం చేస్తున్నామని, మీరు ఆలోచించండి, మేము అమలు చేస్తాం" అనే నినాదంతో పర్యాటక శాఖ ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.మీరు దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ వెడ్డింగ్ ఈవెంట్‌గా నిరూపించుకున్నారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా నెంబర్ వన్ వెడ్డింగ్ ఈవెంట్‌గా ఎదిగే సమయం వచ్చిందని, తదుపరి ఎడిషన్‌కు మార్చి, రాజస్థాన్, పంజాబ్, కాశ్మీర్, గోవా వంటి భారతదేశంలోని వివిధ సంస్కృతులను ఒకే వేదికపై పరిచయం చేయాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, ప్రధాన కార్యదర్శి రవి బురా, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం నన్ను బెదిరిస్తున్నారు మాకు ప్రాణ రక్షణ కల్పించండి

**బాధితురాలు చేకూరి నాగేంద్రమ్మ**

ఖమ్మం/అక్షిత బ్యూరో :



ఆస్తికోసం నన్ను బెదిరిస్తున్నారు మాకు ప్రాణ రక్షణ కల్పించాలని ఖమ్మం నగరం విడివోస్ కాలనీ వాసి చేకూరి నాగేంద్రమ్మ (భర్త సత్యం బాబు(లేట్)) వేడుకున్నారు. నిన్న ఖమ్మం కిన్నెర హొటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాకు శ్రీధర్ శేఖర్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిద్దరిని మంచిగా పెంచి పెద్ద చేసి విద్యా బుద్ధులు నేర్పించి వివాహాలు చేసినాము.నా భర్త చాలా ఏండ్లు కష్టపడి తన స్వార్జితంగా పెద్ద మొత్తంలోనే స్తిరాస్తులు కూడా బెట్టాడు.చిన్న కుమారుడికి వివాహం చేసిన కొద్ది రోజులకే అతని స్వభావంలో మార్పు వచ్చింది. అతని మామ అయిన డోర్నకల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన తాళ్ళూరి బాబు జోక్యం మా కుటుంబ వ్యవహారాలలో క్రమంగా ఎక్కువయ్యింది. 2014 సం. లోనే సిరాస్తి గొడవలు సృష్టించాడు. అతను చెప్పింత ఆస్తి తన కూతురు అల్లుడు పేర్లతో నా భర్త యొక్క స్వార్జిత ఆస్తిని వ్రాసి ఇవ్వాలని నానా రకాలుగా వత్తిడి తెచ్చాడు. తర్వాత వారు ముగ్గురు కలిసి మానసిక వేదింపులకు గురి చేశారు. ఖమ్మంలో పేరున్న కొందరు పెద్దలు జోక్యం చేసుకుని సర్దుబాటుకు ప్రయత్నించారు. యంయల్ పార్టీకి చెందిన నాయకుడు వంటి వారు మధ్యే మార్గంగా నా చిన్న కుమారుడికి రూ.75 కోట్ల విలువైన ఆస్తిని రాసి ఇచ్చేవిధంగా ఒప్పందం చేసినారు ఇరు పక్షాలు ఒప్పుకున్నాము. కాని కొద్ది రోజులకే అందుకు విరుద్ధంగా మా చిన్న కుమారుడు అతని భార్య సుజాత అతని మామ కలిసి గొడవలు లేవదీశారు. అయినప్పటికీ మరి కొందరు పెద్దలు కూడా కలిసి రూ.85 కోట్ల ఆస్తి ఇచ్చే విధంగా 2023 సం. లోనే ఒప్పందం చేశారు. ఇరు పక్షాలు ఓప్పుకున్నారు. మళ్ళీ దానిని కూడా కాదని నా భర్తను అవమానకరంగా తిట్టడం బెదిరించడం కొట్టడం చేశారు. ఇవన్నీ తట్టుకోలేని నా భర్త మరణ వాగ్మూలం వ్రాసి ది.02-12-2024న వృద్ధాప్యంలో ఆత్మహత్య చేసుకున్నాడు. నేను ఒంటరి దానను అయి పోయాను. తర్వాత నా పెద్ద మనమడి పెండ్లి సమయంలో కూడా వచ్చి ఇదే ఆస్తి తగాదా చేసి ఆటంకపరిచి బంధు మిత్రులందరిలో అవమానించారు. ది.11-09-2025న నా చిన్న కోడలు సుజాత రైడీల్లాగా వ్యవహరించే మరో ముగ్గురు మహిళలను పదిమంది వరకు పురుషులను తన వెంటబెట్టుకుని నా యింట్లోకి వచ్చింది. వృద్ధురాలిని అని చూడ కుండా నా చిన్న కొడుకు తన భార్య కూడా ఏమే ఇష్టం వచ్చినట్లు బండ బూతులు తిట్టారు.ఇంట్లో అంతటా వెతికి అన్ని రకాల తాళం చెవులు తీసుకున్నారు. నన్ను ఇంట్లో నుండి బయటకు వెళ్ళమని బెదిరించారు. ఇప్పుడు కూడా వారంతా నా పెద్ద కుమారుడి ఇంట్లోనే ఉన్నారు. అతన్ని కొట్టారు. లోపలి నుండి గేట్ తాళం వేసుకున్నారు. మాకు మంత్రి అండ ఉన్నది. పోలీసులుగాని ఖమ్మంలో ఇంకెవ్వరైనా మమ్ములను ఏం చేయలేరు. ఎవరినైనా డబ్బులతోకొనేస్తాం. లేదా బెదిరిస్తాం. మాకు వంద కోట్ల ఆస్తి రాసిస్తేనే వెళ్ళిపోతాం అంటున్నారు. వీరిలో చిన్న కొడుకు కోడలు వారి బంధువులు తదితరులున్నారు. ది.12-09-2025న. నేను పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాను. అతి దగ్గర్లోనే పోలీస్ స్టేషన్ ఉన్నది. పోలీసులు అప్పుడప్పుడు వచ్చి వారిని చూసి వెళ్ళి పోతున్నారు. కాని వారిని బయటకు వెళ్ళమని చెప్పట్లేదు. ఈ నెల పదోతేదీన వచ్చిన ఈ రౌఢీ ముఠా మా పెద్ద వియ్యంకుడి మా పెద్ద కుమారుడి నా యిండ్లల్లో దూరి చేయకూడని అఘాఇత్యాలన్నీ చేస్తున్నారు. కావున తమరి అండ ఉన్నదని చెప్పుకుని వితంతు ఒంటరి వృద్ధురాలినైన నా ఇంట్లో తిష్టవేసి నాకు సంభంధంలేని వంద కోట్ల ఆస్తి రాసివ్వమని బెదిరిస్తున్న ఈ రౌఢీ ముఠాను బయటకు పంపించి నాకు వీరి నుండి ప్రాణ హాని లేకుండా నా భర్త యొక్క దుస్థితే నాకూ రాకుండా కొంతకాలం బ్రతికేట్లు చేయగలరని మంత్రి ని కోరుతున్నాను.

## తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్**



అక్షిత న్యూస్ మునగాల

మునగాల తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని పోరాట చరిత్ర చెరిపితే చెరిగిపోనిదని అదే స్ఫూర్తితో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారుఆదివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం భవనం సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించి అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం వల్లే పోలీస్ యాక్షన్, భూస్వామ్య వ్యవస్థ పతనమైనదని, భూ సంస్కరణ ఏ జెండాతో దేశం ముందుకు వచ్చిందని అన్నారు భూర్జువపార్టీలు ఆనాడు జరిగిన పోరాటంలో ఎక్కడ కూడా కనిపించని వారు తెలంగాణ సాయుధ పోరాటాన్ని మత పోరాటంగా వక్రీకరిస్తున్నారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ధర్మబిక్షం, భీమ్ రెడ్డి నర్సింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు చాకలి ఐలమ్మ, మగ్దం మొయినుద్దీన్ పోరాటాలు చేశారని తెలిపారు మునగాల వరగాణ ప్రాంతంలో 36 మంది వీరమరణాలు పొందారని, 26 మంది కాల్పుల్లో మరణించారని అన్నారు. ఈప్రాంతంలో ముఖ్యులు సీమ గురవయ్య తొలి అమరుడని, ఉప్ప రామయ్య, గట్టు గోపాలకృష్ణయ్య, కేశబోయిన ముత్తయ్య, సుంకర లక్ష్మి నర్సయ్య, ఉప్పల లక్ష్మారెడ్డిచిల్లంచర్ల రఘునాదం లు పోరాటాలు చేసినవారిలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాఘవరెడ్డి, సాలెరవి,శివ కొండగాని శ్రీను, దేశగాని శ్రీను, జక్కుల శేఖర్ సిపిఎం నాయకులు బ్రి శ్రీరాములుస్టాలిన్ రెడ్డి బచ్చలకూర స్వరాజ్యం నాయకులు రమేష్ కందిబండ సత్యనారాయణయూగేందర్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సిరిమువ్వ నాట్యాలయ సిరి వెన్నెలకు జాతీయస్థాయి ప్రథమ బహుమతి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ ఆర్డిటోరియంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ట్రస్ట్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ వారు హైదరాబాదులో సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి కూచిపూడి నృత్యం పోటీలలో మిర్యాలగూడకు చెందిన శ్రీపాద శ్రీ వెన్నెలకు జూనియర్ కేటగిరీలో జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. నాట్య గురువు కలకొండ రాము మాట్లాడుతూ శ్రీపాద సిరివెన్నెల 2023 నుండి 2025 వరకు హైదరాబాద్ తిరుపతి గుంటూరు నల్గొండ, వివిధ ప్రాంతాలలో ఎన్నో బహుమతులను సాధించడం జరిగిందని వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే ఐదు సంవత్సరాలుగా నేర్చుకోవడం జరిగిందన్నారు. చదువులో బాగా రాణిస్తుందన్నారు. రాబోయే రోజులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని అవార్డులు సాధించాలని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నాట్యాలయంలో అనేక మంది అనేక అవార్డులు సాధించాసరు.

## తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ వైఖరిని తిప్పికోట్టాలి

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శం**

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**

గరిడేపల్లి అక్షిత ప్రతినిధి..



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ వైఖరిని తిప్పికోట్టాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 79వ వార్షికోత్సవం సందర్భంగా సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలు మండలంలోని గానుగబండ, కొండాయిగూడెం, రంగాపురం గ్రామాలలో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం నవాబ్ నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం, 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని ఆయన అన్నారు.225 సంవత్సరాల పాటు హైదరాబాద్ సంస్థానాన్ని నిజాం నవాబ్ పరిపాలన చేసినారని అన్నారు.మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో హైదరాబాద్ సంస్థానం లోని ప్రజలపై వేధింపులు,మహిళలను చిత్ర హింసలకు గురి చేసినారని ఆయన అన్నారు.నైజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినా రని,ఆయన అన్నారు.ఆనాడు వెట్టిచాకిరీ పేరు తో ప్రజలను దోచుకునే వారని,రైతులు పండించిన పంటలను పన్నుల రూపంలో దోచుకునే వారని, వాటన్నిటికీ వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు చేసి ప్రజలను విముక్తి చేసిన ఘనత కమ్యూనిస్టులదని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను హిందూ, ముస్లింల పోరాటంగా బీజేపీ చెప్తుందని ఆది తప్పని చరిత్రను వక్రీకరించి బీజేపీ పబ్బంగడుపుకోవాలని చూస్తుందని ఆయన అన్నారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలు గ్రామాల్లో సంఘం ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగినారని ఆయన అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదని ఆయన అన్నారు.4000 మంది కమ్యూనిస్టులు ఆ పోరాటంలోప్రాణాలు కోల్పోయినారని ఆయన అన్నారు.3000ల గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకున్నారని. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి నారని. ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం వలన దేశ వ్యాప్తంగా ఉన్న అనేక సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనం చేసినారని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మార్గదర్శిగా తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్ర వున్నదని ఆయన అన్నారు..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపాల వద్ద, పార్టీ దిమ్మెల వద్ద ఎర్రజెండాను సిపిఐ యువ నాయకులు కొత్త విష్ణువర్ధన్ రెడ్డి ఆవిష్కరించినారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, తిరగమల్ల కిరణ్,తాళ్ల తిరపయ్య, కట్టా అశోక్, అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, మాతంగి ఎంకన్న, కొమ్ము వెంకన్న, బందు రామయ్య, దైద ఏసు పాదం,కర్నె సైదిరెడ్డి,మెండె లింగరాజు, హలీం, పంగ గోవిందు ,పంగా సైదులు, షేక్ నబి సాహెబ్, పీర్ సాహెబ్, దొండపాడు సైదులు,నబి సాహెబ్, ఈద నాగరాజు,మెండే లింగయ్య, ఈద సైదులు,రసూల్,పోకల నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోతే 15 నుంచి నిరవధిక బంద్

**ప్రైవేట్ యాజమాన్యాల బందుకు సహకరించండి ...ప్రైవేట్ కళాశాలలను కాపాడండి.**

**ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ (ఫాతి) .**

భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత న్యూస్.





తెలంగాణ రాష్ట్రలో గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు 8,600 కోట్లు స్కాలర్షిప్‌లు, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంపై ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య (ఫాతి) ఆందోళన వ్యక్తం చేసింది. ఫాతి నాయకులు ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్ట రెడ్డికి శుక్రవారానికి నోటీసు అందజేసి వెంటనే బకాయిలను విడుదల చేయకపోతే ఈ నెల 15 నుంచి నిరవధిక బంద్ చేయాలని హెచ్చరించారు.

**యాజమాన్యాల అనంతరం విద్యార్థి సంఘాల మద్దతు**

కొత్తగూడెం కేంద్రంలోని సమావేశంలో ప్రియదర్శిని, అనుబోస్, అబ్దుల్ కలాం, భద్రాచలం మారుతి బీఈడీ, కెఎల్ఆర్ ఇంజినీరింగ్, నలంద వంటి సంస్థల ప్రతినిధులు పాల్గొనగా, ఫాతి యాజమాన్యాలకు విద్యార్థి సంఘాల మద్దతును కోరారు. ప్రముఖ అడ్వొకేట్ సాధిక్ పాష్ సంఘీభావం వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు (పిడిఎస్‌యూ, డిఎస్ఎఫ్ఐ, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ తదితరులు) కూడా సమావేశంలో పాల్గొని ఫాతి డిమాండ్లను ఆమోదించినట్లు తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు**

గత నాలుగు సంవత్సరాలకు సంబందించిన స్కాలర్షిప్‌లు, ఫీజు రీయంబర్స్మెంట్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలి. రీయంబర్స్మెంట్ పథకాన్ని పునర్విస్తారించటానికి తీసుకొస్తున్న ఫేషియల్ రికగ్నిషన్, హాజరు వంటి కొత్త షరతులను నిలిపి పెట్టాలి. ఇవి పథకాన్ని నీరెత్తి పెట్టే చర్యలని వారు ఆరోపిస్తున్నారు.

ఎన్నికల ముందు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా, వార్షిక ఆదాయం 3 లక్షలు కంటే తక్కువ ఉన్న పేద విద్యార్థులకు రీయంబర్స్మెంట్ అందించాలి.

గిరిజనుల కేటాయించిన నిధులను పక్కదారికి పాకకుండా విద్యార్థుల అభివృద్ధికి సరిపోయే విధంగా వినియోగించాలి. "రియంబర్స్మెంట్ ఎదురు చూస్తూ చదువును పూర్తిచేసిన శాతం విద్యార్థులు ఉన్నారు. నాలుగు సంవత్సరాల బకాయిలు విడుదలకపోవడం వల్ల పేద విద్యార్థుల విద్యాభ్యాసం దెబ్బతింటోంది." వారు ప్రభుత్వాన్ని తక్షణమే చర్యలకు రావాలని కోరారు. లేకపోతే 15 తారీఖు నుండి రాష్ట్రవ్యాప్తంగా సమీకృత నిరసనలకు వీరెవరు ఆహ్వానించబోతున్నామని హెచ్చరించారు. ప్రస్తుతం పరిస్థితి తీరుకాకపోతే విద్యారంగం ఉద్రిక్తతకు గురవ్వే అవకాశం ఉంది. ఫాతి మరియు విద్యార్థి సంఘాల హెచ్చరిక ప్రభుత్వానికి గట్టి సంకేతంగా మారింది బకాయిలను విడుదల చేస్తేనే పరిస్థితి సాధారణతకు రాగలదు లేకపోతే బంద్ వంటి ఆర్థిక చర్యలు రోడ్డు మీద ప్రచారకాండలకు దారితీసే అవకాశం ఉంది.ప్రభుత్వం ఈ డిమాండ్లకు స్పందించి బకాయిలను విడుదల చేస్తే పరిస్థితి శాంతియుతంగా చక్కబడగలదు. కానీ తక్షణమే చర్యలు తీసుకోకపోతే అకారణ ఆందోళనలతో విద్యారంగం గురుతర చీకటిలోకి వెళ్ళే ప్రమాదం ఉన్నట్లు యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు హెచ్చారు.

## పేద విద్యార్థులకు రెండు లక్షల స్కాలర్షిప్పుల పంపిణీ.

**కోదాడ అవోపా సేవలు అభినందనీయం..**

**అవోపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్.**

కోదాడ అక్షిత ప్రతినిధి



కోదాడ ఆవోప చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర అవోపా అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు పేర్కొన్నారు. అవోపా కోదాడ 21వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అన్ని దానాల కెల్లా విద్యా దానం గొప్పదన్నారు. కోదాడ అవోపా వారు పేద ఆర్యవైశ్య విద్యార్థులకు రెండు లక్షల రూపాయల స్కాలర్షిప్లను, వైశ్య వృద్ధ మహిళలకు పెన్షన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యానిధి కోసం సుమారు 20 లక్షల నిధిని ఏర్పాటు చేయటం గొప్ప విషయమన్నారు. ఆర్యవైశ్యులలో మెరిట్ కలిగిన పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రతి ఆర్యవైశ్యుడు ముందుకు రావాలన్నారు. ఆర్య వైశ్యులు రాజకీయంగా ముందడుగు వేస్తూ ఇతర సామాజిక వర్గాల తో పాటు ప్రత్యేకంగా ఆర్యవైశ్యుల కోసం ఎక్కువగా కృషి చేసే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయాలలో చురుకుగా ఉండే ఆర్యవైశ్యులను ఆర్యవైశ్యులందరూ పార్టీలకతీతంగా ప్రోత్సహించాలన్నారు. ఆర్థిక సహాయాన్ని అందిపుచ్చుకొని ఆర్థిక అభివృద్ధి సాధించిన వారు తిరిగి పేద ఆర్యవైశ్య విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అవోపా విద్యా నిధికి సహకరించిన దాతలను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నూతనంగా పదవులు పొందిన వారిని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మహిళా మణులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అవోపా కోదాడ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్, కోదాడ అవపా వ్యవస్థాపకులు గోళ్ళ చంద్రయ్య, అవోపా రాష్ట్ర బాధ్యులు కట్టా రవికుమార్, రఘు వంశీ, ఇరుకుల్ల చెన్నకేశవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కందిబండ వెంకటేశ్వరరావు, చారుగుండ్ల రాజశేఖర్, మా శెట్టి అనంత రాములు, పోతుగంటి అభిరాం, పైడిమర్రి నారాయణరావు, తూములూరి జనార్ధన్, ఓరుగంటి శ్రీనివాసరావు, కొండ్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో సుదర్శన హెూమం




నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి :

మండలపరిధిలో గోపలాయ పల్లి గ్రామం గుట్టపైన వెలిసిన స్వయంభు శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఆదివారం సుదర్శన హెూమం, నరసింహ హెూమం, వేద పాఠశాల ప్రిన్సిపాల్, దేవాలయ ప్రధాన పూజారి, దత్తాత్రేయ శర్మ, దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ధర్మపత్ని రాజేశ్వరి దేవి, ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు, అనంతరం హెూమంలో కూర్చున్న వారికి దేవాలయ ఆధ్వర్యంలో శాలువాగప్పి సన్మానించారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.దేవాలయ కార్యనిర్వాహణాధికారి చిక్కేటి వెంకటరెడ్డి, హెూమంలో కూర్చున్న వారు తీగల యాదగిరిరావు ధర్మపత్ని చంద్రకళ. దేవేందర్ గౌడ్ ధర్మపత్తులు సుజాత. దీప విజయభాస్కర్ రెడ్డి ధర్మపత్ని నిర్మలాదేవి. అంజయ్య ధర్మపత్ని మల్లేశ్వరి. అనంత చారి ధర్మపత్ని గీత. శ్రీమన్నారాయణ ధర్మపత్ని రమాదేవి, ఈ కార్యక్రమంలో దోసపాటి విష్ణుమూర్తి, షరాబు శ్రీనివాసు, దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం లో తెలంగాణ సాయుధ రైతంగా పోరాటా అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు**

**అక్షిత న్యూస్ మునగాల**



మునగాలబీ– తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణ వ్యాప్తంగా భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బర్రి శ్రీరాములు అన్నారు ఆదివారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ మునగాల పరగణ ప్రాంతం జమిందార్ ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో మట్టి మనసుల యదను తట్టి ఎట్టి బ్రతుకులను విముక్తి గాయించిన అమరవీరుల ను యాది చేసుకుంటూ ఈనెల 16న జగన్నాధపురం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల 76వ వారోత్సవాల సభను జయప్రదం చేయాలని ఈ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి హాజరవుతున్నారు. ఈ వారోత్సవాల సభ సందర్భంగా మండల కమిటీ సభ్యులు పార్టీ శాఖ కార్య దర్శులు పార్టీ సభ్యులు హాజరుకావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, వీరబోయిన వెంకన్న, బోళ్లకృష్ణారెడ్డి, ఇంకా తదితరులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్దే మా ప్రధాన ధ్యేయంగా పని చేస్తాం...

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో రూ. 1 కోటి 40 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను సంబంధిత అధికారులతో, స్థానికవాసులతో కలసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . స్థానిక ప్రజలు విధ్యుత్, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ.. ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ డివిజన్ అభివృద్ధికి కృషిచేస్తూ, ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించి కృషిచేస్తామన్నారు.స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్న వారి విమర్శలకు సరైన సమయంలో సమాధానం చెబుతామని ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సూచించారు. వర్షపు నీటి ప్రవాహం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని.. శాశ్వత పరిష్కార దిశగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.

డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు కాలయాపన చేస్తున్నారన్నారు. ఐదు దశాబ్దాలుగా లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరద నీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరికెపూడి పూడి గాంధీ సహకారంతో సమస్యను పరిష్కరించి నీటి ప్రవాహం కోసం చర్యలు తీసుకున్నామన్నారు.చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సైతం వర్షపు నీరు ప్రవహించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందించి కార్యచరణ చేపడుతున్నామని తెలిపారు.

సీసీ రోడ్డు పనులకు ఇరువైపులా ఉన్న ర్యాంపులను, అరుగులను తొలగించి స్థానిక కాలనీవాసుల సౌలభ్యం కొరకు రోడ్డు వెడల్పుగా ఉండుటకై రాంపులను, అరుగులను తొలగించాలని సూచించారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి నాణ్యతతో చేపట్టాలని స్థానిక వాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులను జాప్యం చేయకుండా చూడాలని తెలిపారు. స్థానికులు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని అప్పుడే పనులు నాణ్యతగా జరుగుతాయని అన్నారు. రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు నాసిరకంగా చేపడితే ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్, కుమార్, విజయ్, ఖాసీం, కొండల్ రావు, శ్రీనివాస్ యాదవ్, వినోద్, కొండయ్య, రాజేష్, అంజయ్య, యాదయ్య, సుభాష్, రమణ, ఆంజనేయులు, సాయిరామ్, వినోద్, డేవిడ్, రాజు, ఆంజనేయులు, సురేష్, కిరణ్, మురళి, కుమారి, కృష్ణవేణి, సురేఖ, లక్ష్మి, స్థానిక బస్తీవాసులు, విధ్యుత్ విభాగం సభ్యులు, వాటర్ వర్క్స్ విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# హరితహారం మొక్కలకు రక్షణేది ?

**హరితహారం చెట్ల నరికివేత పట్టించుకోని అధికారులు**

**మొక్కలను రక్షించాల్సిన బాధ్యత అధికారులకు పట్టదా...**

**హరితహారం చెట్లను నరికేసిన పట్టించుకోరా ?**

**మొక్కలకు సంరక్షణ చర్యలు ఉండవా ?**

**అధికారులు జర నిద్రలేవండి.....**

**గుడిపల్లి /పిఏపల్లి, అక్షిత ప్రతినిధి :**

పెద్ద ఎత్తున రోడ్లకు ఇరువైపులా హరితహారం చెట్లు నరికివేతకు గురవుతున్నా ఇటు పంచాయతీ అధికారులు అటు అటవీశాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. సొంత స్థలాల్లో పెరిగిన చెట్లను తొలగించడానికి అనుమతుల పేరుతో ఇబ్బందులు గురిచేసే అధికారులు.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వాలు ప్రజాధనం కోట్లాది రూపాయలు వెచ్చించి హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతి ఏడాది వాన కాలంలో ప్రజలందరినీ భాగస్వాములు చేస్తూ అధికారులు ప్రజాప్రతినిధులు అందరు కలిసి హరితహారం మొక్కలు నాటారు. పెంచిన చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు నరికేస్తున్న కనీసం చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వెలివెత్తుతున్నాయి. అధికారులు మొద్దు నిద్రలో పడిపోయారు. నాటిన హరితహారంలో నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోయింది. మొక్కలను అధికారులు గాలికి వదిలేయడంతో నేడు హరితహారం మొక్కలను నరికి వేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారం ద్వారా నాటిన మొక్కలకు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు నిద్రమత్తులో వాటిని పట్టించుకోవడం లేదు. అంగడిపేట ఎక్స్ రోడ్ గ్రామపంచాయతీ పరిధిలో అంగడిపేట క్రాస్ రోడ్ నుండి పీఏ పల్లి వైపు వెళ్తున్న రోడ్డుపై హరితహారం చెట్లను నరికేశారు. నిత్యం అంగడిపేట ఎక్స్ రోడ్ నుండి పీఏ





పల్లి మండలానికి అధికారులు విధులకు వెళ్తుంటారు. కానీ వారికి రోడ్డు ప్రక్కన నరికివేసిన హరితహారం మొక్కలు మాత్రం కనిపించడం లేదని స్థానికులు ప్రయాణికులు మండిపడుతున్నారు. మొక్కల సంరక్షణపై నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు, స్థానికులు ప్రయాణికులు కోరుతున్నారు.

# భవ్యంగా యోగా ఉత్సవం

**కిషన్ రెడ్డి ప్రశంసలందుకున్న కోల సైదులు ముదిరాజ్**

**ఎల్బీ స్టేడియంలో 50 వేల మంది యోగా సాధకులతో ఉత్సవం**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో జూన్ 20న ఎల్బీ స్టేడియంలో సుమారు 50 వేల మంది యోగా సాధకులు పాల్గొని భవ్యంగా యోగా ఉత్సవం నిర్వహించిన విషయం తెలిసిందే. ఆదివారం హైదరాబాద్ లో తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ ద్వారా జరిగిన అభినందన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా యోగా చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కోల సైదులు ముదిరాజ్ కు సన్మానించి ప్రశంస పత్రాన్ని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అందజేశారు. యోగా ద్వారా సమాజానికి ఆరోగ్యాన్ని, సంతోషాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యోగా సాధకులు, యోగా టీచర్లు, నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సైదులుకు పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఉర్దూ పాఠశాలల్లో సిబ్బందిని నియమించాలి

**సర్కార్ పై వత్తిడి తేవాలి**

**అసదుద్దీన్ ఓవైసీని కోరిన సయ్యద్ ఫారుఖ్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత, ప్రాధమికోన్నత, ప్రాధమిక పాఠశాలల్లో ఉర్దూ బోధన, బోధనేతర సిబ్బందిని నియమించేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని హైదరాబాద్ ఎంపీ, ఎఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీని కోరినట్టు నల్లగొండ జిల్లా ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుఖ్ ఆదివారం విలేఖరులకు తెలిపారు. హైదరాబాద్ లో ఓవైసిని కలిసి అనేక ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉర్దూయేతర బోధన, బోధనేతర సిబ్బందిని నియమించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించినట్టు తెలిపారు. ఉర్దూ బోధనకు ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక డిఎస్సి నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరాలని తెలిపినట్టు ఆయన అన్నారు. అదేవిధంగా నడికుడి – బీబీనగర్ రైల్వే మార్గాన్ని డబ్లింగ్ చేయాలని కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని కోరినట్టు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున జిల్లాలో పోటి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరగా పార్టీని బలోపేతం చేయాలన్నారని ఆయన తెలిపారు. సమస్యల పారిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట మౌజన్ రిజ్వాన్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కొమ్మూరి

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆయా గ్రామాల్లోని ప్రజల ఆహ్వానం మేరకు ఆదివారం చేర్యాల మండలంలోని కాశ గుడిసెలు, కడవేరుగు, ముస్త్యాల, చుంచునకోట, గ్రామాల్లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి అభివృద్ధి పనులను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించిన, ఏ ఒక్క గ్రామంలో కూడా అభివృద్ధి పని జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసి వారు కన్న కలలను నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఏఎంసీ వైస్ చైర్మెన్ కామిడి జీవన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, మండల అధ్యక్షులు డిసిసి ఉపాధ్యక్షులు మెరుగు శ్రీవివాస్ గౌడ్, గంగం నర్సిరెడ్డి, చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన నాయకులు బందిగా రాకేష్ కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానీబాబు, బూమని బాలరాజు, కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, ధూల్మిట్ట మండల అధ్యక్షులు కోల సాయిలు, నర్మెట్ట మండల



అధ్యక్షులు రాజబోయిన లక్ష్మి నారాయణ, తాటికొండ వేణుగోపాల్, గుడెపు మహేష్, మాజీ సర్పంచులు రంగు శంకర్, రమణారెడ్డి, నాయకులు ఆరుట్ల వినీత్ బాబు, పాల లక్ష్మీ నారాయణ, ఆడెపు చంద్రయ్య, గూడ రాజిరెడ్డి, తడక లింగం, బైతి శీను కొలుపుల యాదగిరి జక్కి రెడ్డి సుదర్శన్ రెడ్డి, తాటికొండ సదానందం,కాశెట్టి ఉపేందర్, ఎస్.కె. శరీఫ్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో వైభవంగా మిలాద్ ఉన్ నబి

**ప్రముఖ మసీదుల్లో ప్రత్యేక నమాజ్‌లు**

**మొహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని ప్రతి ఏటా మిలాద్ ఉన్ నబీ నిర్వహణ**

**మొహమ్మద్ ప్రవక్త త్యాగ్యాలు సేవలను ఇమామ్‌లు ముస్లింలకు వివరిస్తారు**

**పటాన్‌చెరులో ముస్లింల శాంతి ర్యాలీ**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**







పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లింలు ఆదివారం మిలాద్–ఉన్–నబి పర్వదినాన్ని వైభవంగా జరుపుకున్నారు.ప్రముఖ మసీదుల్లో ప్రత్యేక నమాజ్‌లు చేశారు.ఇస్లాం మత స్థాపకుడైన మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ పర్వదినాన్ని ముస్లింలు ఏటా నిర్వహిస్తుంటారు.ఈ సందర్భంగా మసీదుల్లో మహ్మద్ ప్రవకర్త, ఆయన చేసిన త్యాగాలు, సేవలను ఇమామ్‌లు ముస్లింలకు వివరిస్తారు.మహ్మద్ ప్రవక్త బాటలో నడవాలని పిలుపునిస్తారు.ఆయన బోధనలను ఈ పర్వదినాన ముస్లింలు ఆచరిస్తారు. పటాన్‌చెరు టౌన్ ప్రాంతాల్లోనూ మిలాద్–ఉన్–నబీ వైభవంగా నిర్వహించారు.పాత మార్కెట్, పలు ప్రాంతాల్లో వున్న ముస్లింలు ఈ పండగను ఎంతో వైభవంగా నిర్వహించుకు న్నారు.ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మైత్రి క్రికెట్ క్లబ్ నుండి ప్రారంభించారు.పురుషులు, ముఖ్యంగా యువకులు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించారు. కొంతమంది మోటారుసైకిళ్లు, మరికొంత మంది నడుస్తూ ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీలో మహ్మద్ ప్రవక్తపై రచించిన గీతాలను ఆలపిస్తూ ముస్లింలు ముందుకు సాగారు. పటాన్‌చెరు టౌన్ లో ప్రారంభమైన ర్యాలీ మైనారిటీ ఫంక్షన్ హాల్ చేరుకుంది.అనంతరం అక్కడ అంతా సమావేశమై పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఎస్పీ ఆదేశాలతో పటాన్‌చెరు ప్రాంతంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూశారు.పటాన్‌చెరు పోలీసుల సహకారంతో ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. పటాన్‌చెరు డి.ఎస్.పి.. సీఐలు వినాయక రెడ్డి. పలువురు ఎస్ఐలు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు యాసిన్ అష్రఫీ,మతిన్ బేగ్, మీరాజ్ ఖాన్,మహమ్మద్ షకీల్ లడ్డు,మొహమ్మద్ దస్తగీర్ చోటు, మహమ్మద్ అఫ్జల్ అలీ,ఫయాజ్, ఇమ్రాన్,సోయల్ ఖాన్, వసీం,మసూద్ ఖాన్,దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073